## ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును

# ప్రారంభించిన ప్రధాని మోదీ

భువనేశ్వర్: విదేశీ భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలు ను ప్రారంభించింది. భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా ఈ రైలును వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఎన్ఆర్ఐ టూరిస్టుల కోసం ఈ రైలును స్టార్ట్ చేశారు. ఢిల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ నుంచి ఈ రైలు బయలుదేరింది. మూడు వారాల జర్నీ ఉంటుంది. దేశంలోని పలు సంప్రదాయ, మతపరమైన ప్రదేశాలను ఆ రైలు చుట్టివస్తుంది. ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్‌ను.. ప్రత్యేక టూరిస్టు రైలును రూపొందించారు. విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం ఈ టూరిస్టు రైలు కాన్సెప్ట్‌ను డెవలప్ చేశారు. 45 ఏండ్ల నుంచి 65 ఏండ్ల మధ్య ఉన్నవారు ఈ రైలులో ప్రయాణం చేయవచ్చు. తమ చారిత్రాత్మక మూలాలను టచ్ చేసే రీతిలో ఈ రైలు రూట్‌ను క్రియేట్ చేవారు. ఢిల్లీ నుంచి బయలుదేరిన రైలు.. ఆ తర్వాత అయోధ్య చేరుకుంటుంది. అక్కడ నుంచి పాట్నా, గయా, వారణాసి, మహాబలిపురం, రామేశ్వరం, మధురై, కొచ్చి, గోవా, ఎక్తా నగర్(కేవడియా), అజ్మీర్, పుష్కర్, ఆగ్రా పట్టణాలను ఆ రైలు చుట్టువస్తుంది. ఈ రైలులో 156 మంది ప్రయాణికుల ట్రావెల్ చేసే అవకాశం ఉంటుంది. విదేశాంగ శాఖ, భారతీయ రైల్వే, ఐఆర్‌సీటీసీ కలిసి .. ప్రవాసీ రైలును స్టార్ట్ చేశారు. వివిధ దేశాల్లోని భారతీయ ఎంబసీల నుంచి ఈ రైలు ప్రయాణికుల కోసం దరఖాస్తు చేశారు. తక్కువ ఆదాయం ఉన్న వారికి ఈ రైలులో ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నారు. విదేశాంగ శాఖ ప్రకారం.. రైలు టూరుకు చెందిన అన్ని ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఆయా దేశాల నుంచి ఇండియాకు వచ్చే ప్రవాసీల రిటర్న్ విమాన ఖర్చులో 90 శాతం కూడా ప్రభుత్వమే పెట్టుకోనున్నది. ప్రయాణికులు కేవలం 10 శాతం ఛార్జీ మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ రైలులో టూర్ చేసే వారికి 4స్టార్ హోటల్ అకామిడేషన్ ఇవ్వనున్నారు. రైలు ఆవిష్కరణ గురించి మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఓ ట్వీట్ చేశారు.

## ఆ కూతల పార్టీకి ఎలాంటి ఎజెండా లేదు..

ఢిల్లీ: బీజేపీ పై ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి తీవ్ర విమర్శలు చెప్పారు. బీజేపీ ఎప్పుడూ ప్రత్యర్థి పార్టీలను దూషిస్తూ ఉంటుందని, ఆ కూతల పార్టీకి ఒక ఎజెండా అంటూ లేనేలేదని ఆమె మండిపడ్డారు. ఆప్ చీఫ్ అర్వింద్ కేజ్రీవాల్ ను దూషించడమే వారికున్న ఏకైక ఎజెండా అని ఎద్దేవా చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ తమ చీఫ్ మినిస్టర్ అభ్యర్థి ఎవరో కూడా ప్రకటించే స్థితిలో లేదని విమర్శించారు. ఎన్నికల్లో ఎవరిని గెలిపించాలో ఢిల్లీ ప్రజలే నిర్ణయించుకోవాలని, బీజేపీ వైఖరిని చూస్తుంటే ప్రజలకు నిర్ణయం తీసుకోవడం చాలా సులువే అనిపిస్తోందని అతిషి వ్యాఖ్యానించారు. న్యూఢిల్లీ నియోజకవర్గంలోని గోవింద్‌పురిలో ఆప్ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం అతిషి మీడియాతో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా బరిలో దిగుతుండటంతో అక్కడ త్రిముఖ పోరు నెలకొంది. ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. ఈ ఎన్నికల కోసం జనవరి 10 నోటిఫికేషన్ విడుదల కానుంది. జనవరి 17 వరకు నామినేషన్‌లు దాఖలు చేసేందుకు అవకాశం కల్పించనున్నారు. 18న నామినేషన్‌ల స్క్రూటినీ నిర్వహిస్తారు. జనవరి 20 వరకు నామినేషన్‌లు ఉపసంహరించుకోవచ్చు.

## నేడు అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం సమావేశం.. కీలక అంశాలపై చర్చ

హైదరాబాద్: నేడు మధ్యాహ్నం (శుక్రవారం) సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించనున్నారు. సమావేశంలో భాగంగా.. రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించనున్నారు. ఈ సమావేశానికి తగిన ఏర్పాట్లపై సాధారణ పరిపాలన శాఖ దృష్టి పెట్టింది. కాగా.. ఈనెల 4వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రైతు భరోసాకి ఆమోదముద్ర వేశారు. అలాగే.. ఇందిరమ్మ ఇళ్లు, బీసీ రిజర్వేషన్లు, నూతన మండలాల ఏర్పాటు, రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం - ఎప్పటి నుంచి ఇవ్వాలనే అనే అంశాలపై చర్చించారు. ముఖ్యంగా.. రైతు భరోసా పై సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. రైతు భరోసా వ్యవసాయ యోగ్య భూములకు రైతు భరోసా ఇవ్వనున్నట్లు తెలిపారు. భూమి లేని వ్యవసాయ రైతు కూలీలకు కూడా ప్రతీ ఏటా 12 వేలు ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం పేరుతో భూమి లేని రైతుకి ఇస్తామని అన్నారు. ఇదిలా ఉంటే.. ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, 95 శాతం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తి అయిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లలో ఫిర్యాదుల కోసం ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఏమైనా సమస్యలు ఎదురైతే కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. మొదటి విడతలో వికలాంగులు, ఒంటరి మహిళలు, అనాధలు, వితంతువులు, ట్రాన్స్‌జెండర్లు, సఫాయి కర్మచారులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

## కుదరదు.. 15నే విచారణ చేపడతాం: సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ : ఫార్ములా ఈ కార్ రేసు కేసును కొట్టేయాలంటూ సుప్రీం కోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు కు ఊరట దక్కలేదు. పిటిషన్‌ను తక్షణ విచారణకు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం నిరాకరించింది. ఏసీబీ తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలంటూ.. కేటీఆర్ సుప్రీం కోర్టులో క్వాష్ వేశారు. అయితే ఈ పిటిషన్‌ను నేడు(శుక్రవారం) విచారణకు స్వీకరించాలని కేటీఆర్ తరపు న్యాయవాది కోరారు. అయితే.. అందుకు సీజే బెంచ్ నిరాకరించింది. ఈ నెల 15వ తేదీన విచారణ జరుపుతామని స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే.. ఈ కేసులో కేటీఆర్ గనుక సుప్రీం కోర్టును ఆశ్రయిస్తే వేస్తే తమ వాదనలు కూడా వినాలంటూ ఏసీబీ తరపున తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కేవియట్ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఇక.. ఏసీబీ కేసును కొట్టేయాలంటూ కేటీఆర్ ఇంతకుముందు హైకోర్టును ఆశ్రయించగా.. అక్కడ ఆయనకు చుక్కెదురైంది. ఏసీబీ దర్యాప్తులో జోక్యం చేసుకోమని పేర్కొంటూ.. ఆయనకు అరెస్ట్ నుంచి రక్షణ సైతం ఇవ్వలేదు.

## చెరువులు కబ్జా చేస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టం

శంషాబాద్ రూరల్, జనవరి 9 : చెరువులు , కుంటలు కబ్జాకు గురవుతున్నా ఇరిగేషన్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం శంషాబాద్ మున్సిపాలిటీలోని గొల్లవానికుంట, ధర్మోజికుంటలు కబ్జాకు గురైనట్లు ఇటీవల మీడియాలో కథనాలు రావడంతో స్పందించిన రంగనాథ్ స్వయంగా పరిశీలించారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సర్వే నంబర్ 104లో గొల్లవాని కుంట 22 ఎకరాల 23 గుంటల విస్తీర్ణంలో ఉంది. ధర్మోజికుంట సర్వే నంబర్ 73లో 10 ఎకరాల 12 గుంటల విస్తీర్ణంలో ఉన్నట్లు తెలిపారు. కానీ ఇక్కడ గొల్లవాని కుంటను పూర్తిగా ధ్వంసం చేసి భారీ భవనాలు నిర్మాణం చేపడుతున్నారు. దీంతో పాటు ధర్మోజికుంట ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లు ఆక్రమంచి నిర్మాణాలు చేపడుతున్న విషయాన్ని గుర్తించిన్నట్లు ఆయన తెలిపారు. వాటిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ధర్మోజికుంటను ఆక్రమించే వారు ఎంతటివారైనా చర్యలు తప్పవన్నారు. ధర్మోజికుంటను పూడ్చివేస్తూ నిర్మాణం చేస్తున్నది ఎవరని కమిషనర్ అధికారులను ప్రశ్నించగా.. కాంగ్రెస్ ఎమ్మెల్యే బంధువులుగా వివరించారు. దీంతో రెండు రోజులలో ప్రహరీ నిర్మాణం తొలగించి చెరువులో వేసిన మట్టిని ఎత్తివేయించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు అసలత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## తిరుపతిలో తొక్కిసలాట ప్రాంతాన్ని

# పరిశీలించిన పవన్ కల్యాణ్



తిరుపతి: విజయవాడ నుంచి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్... నేరుగా తిరుపతి బైరాగిపట్టెడలోని పద్మావతి పార్కు వద్దకు చేరుకున్నారు. తిరుపతిలో నిన్న రాత్రి పద్మావతి పార్కు వద్ద ఉన్న వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ జారీ కేంద్రం వద్ద తొక్కిసలాట జరిగి పలువురు భక్తులు మృతి చెందడం తెలిసిందే. ఈ నేపథ్యంలో... పవన్ కల్యాణ్ తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, డీఎస్పీ చెంచుబాబులతో మాట్లాడారు. పవన్ కాసేపట్లో తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించనున్నారు.

# లండన్ కు వెళ్లేందుకు జగన్ కు సీబీఐ కోర్టు అనుమతి

అమరావతి: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ విదేశీ పర్యటనకు అడ్డంకులు తొలగిపోయాయి. ఆయన లండన్ వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతించింది. ఈ నెల 11 నుంచి 30వ తేదీ వరకు లండన్ కు వెళ్లేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జగన్ కుమార్తెలు లండన్ లో చదువుకుంటున్న సంగతి తెలిసిందే. తన కుమార్తె గ్రాడ్యుయేషన్ డే కోసం లండన్ వెళ్లేందుకు అనుమతించాలని సీబీఐ కోర్టును జగన్ కోరారు. ఆయన విన్నపం పట్ల సానుకూలంగా స్పందించిన కోర్టు 20 రోజుల పాటు లండన్ వెళ్లేందుకు అనుమతించింది. మరోవైపు, నిన్న హైకోర్టులో జగన్ కు ఊరట లభించింది. జగన్ పాస్ పోర్ట్ పొందేందుకు హైకోర్టు ఎన్వోసీ (నిరభ్యంతర పత్రం) జారీ చేసింది. ఐదేళ్ల కాలపరిమితితో జగన్ కు పాస్ పోర్ట్ ఇవ్వాలని సంబంధిత అథారిటీని ఆదేశించింది. ఎన్వోసీ కోసం జగన్ వేసిన పిటిషన్ ను కొట్టేస్తూ విజయవాడలోని ప్రజాప్రతినిధుల కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేసింది.

# పద్ధతి ప్రకారం పని చేయాలి

మొదటి పేజి తరువాయి




విధులు కేటాయించిన పోలీసు అధికారికి ముందస్తుగా ఎలాంటి జాగ్రత్తలు చెప్పారని ప్రశ్నించారు. ఇంత అధికార యంత్రాంగం ఉండి కూడా టికెట్ల పంపిణీ సరిగా ఎందుకు చేయలేకపోయారని అడిగారు. భక్తుల రద్దీ పెరుగుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఘటనాస్థలానికి అంబులెన్స్ ఎన్ని గంటలకు వచ్చిందని అడిగారు. ఏమీ జరగక ముందే చర్యలు తీసుకుంటే దాన్ని అడ్మినిస్ట్రేషన్ అంటారని... ప్రమాదం జరిగిన తర్వాత ఎంత చేస్తే మాత్రం ఏం ఉపయోగమని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటన మరోసారి జరగకుండా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు అన్నారు. పద్ధతి ప్రకారం పని చేయాలని, పద్ధతి ప్రకారం పని చేయడాన్ని నేర్చుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమాషా అనుకోవద్దు అని మండిపడ్డారు. బాధ్యత తీసుకున్నవారు ఆ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని అన్నారు.

## తిరుపతి స్విమ్స్ లో చికిత్స పొందుతున్న తొక్కిసలాట బాధితులకు సీఎం చంద్రబాబు పరామర్శ

తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ జారీ కేంద్రాల వద్ద తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందగా, 40 మంది వరకు భక్తులు గాయపడడం తెలిసిందే. క్షతగాత్రులకు తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇవాళ తిరుపతి వచ్చిన సీఎం చంద్రబాబు స్విమ్స్ ఆసుపత్రికి వద్దకు చేరుకుని, అక్కడ చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. వారిని అడిగి తొక్కిసలాట వివరాలు తెలుసుకున్నారు. గాయాలతో బాధపడుతున్న ఆ భక్తులకు చంద్రబాబు ధైర్యం చెప్పారు. భక్తులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. అనంతరం చంద్రబాబు స్విమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి, బాధితులకు అందుతున్న చికిత్స వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా చంద్రబాబు వెంట రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు ఏసీబీ కోర్టు అనుమతి

మొదటి పేజి తరువాయి



ఆస్ట్రేలియా, సింగపూర్, స్విట్జర్లాండ్‌లో రేవంత్ బృందం పర్యటించనుంది. స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా ఈ నెల 20 నుంచి 24 వరకు 5 రోజుల పాటు ప్రపంచ ఆర్థిక వేదిక 55వ వార్షిక సదస్సు జరగనుంది. ఈ నేపథ్యంలో జనవరి 21 నుంచి 23 వరకూ సీఎం రేవంత్‌తో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజన్, ఇతర ఉన్నతాధికారులు ఆ సదస్సులో పాల్గొననున్నారు. 2024లో దావోస్ పర్యటన సందర్భంగా సుమారు రూ.40వేల కోట్లకుపైగానే పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం వేర్వేరు కంపెనీలతో చేసుకుంది. అవి కార్యరూపం దాల్చి వేర్వేరు దశల్లో ఉన్నట్లు పరిశ్రమ వర్గాలు తెలిపారు. ప్రస్తుత దావోస్ పర్యటనలోనూ మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం బృందం ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనకు ముందు ఆస్ట్రేలియా వెళ్లనున్నారు. ముందస్తు షెడ్యూల్ ప్రకారం ఈ నెల 13నే పర్యటనకు ఏర్పాట్లు చేయాలని భావించినా, సంక్రాంతి పండుగ తర్వాత 15న బయలుదేరే ఆలోచన చేస్తున్నారని సమాచారం. సీఎం రేవంత్ ఆస్ట్రేలియా పర్యటనలో ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి, ఎండీ సోనీ బాల, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తదితరులు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆస్ట్రేలియాలో క్వీన్స్‌లాండ్ క్రీడా విశ్వవిద్యాలయాన్ని వీరు పరిశీలిస్తారు. ఆస్ట్రేలియాలో మూడు నాలుగు రోజుల పాటు పర్యటించిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి బృందం జనవరి 19న సింగపూర్‌కు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అక్కడ రెండు రోజుల పాటు షాపింగ్ మాల్స్‌పై క్రీడా ప్రాంగణాల నిర్మాణాలను పరిశీలిస్తారు. సింగపూర్‌లో పారిశ్రామిక వేత్తల సమావేశంలోనూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొంటారు. అనంతరం దావోస్‌కు చేరుకుని ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొననున్నారు.

## ఆయన ఇంట్లో సోదాలు జరిపి డబ్బును సీజ్ చేయాలి.. కేజ్రీవాల్ డిమాండ్

ఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ బీజేపీ నేతల తీరుపై ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ నేతలు తొక్కని అడ్డదారి లేదని ఆయన విమర్శించారు. డిసెంబర్ 15 నుంచి జనవరి 7 వరకు ఈ 22 రోజుల వ్యవధిలో న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో తమ ఓటును రద్దు చేయాలని కోరుతూ 5,500 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. ఎందుకు ఓటు రద్దు కోరుతున్నారని సంబంధిత అధికారులు ఆయా దరఖాస్తుదారులను ఫోన్‌లు చేసి అడగ్గా.. అసలు తాము ఓటు రద్దు కోసం దరఖాస్తే చేయలేదని చెప్పారని కేజ్రీవాల్ తెలిపారు. ఇదంతా బీజేపీ కుట్ర అని, తమ పార్టీకి పడవని నిర్ధారించుకున్న ఓట్ల రద్దు కోసం ఆ పార్టీ శ్రేణులే ఇలాంటి దరఖాస్తులు చేశాయని ఆరోపించారు. చాపకింద నీరులా ఢిల్లీలో బీజేపీ పెద్ద కుట్రే నడుపుతోందని అన్నారు. ఢిల్లీలో గత 15 రోజుల నుంచి కొత్త ఓట్ల కోసం 13 వేల దరఖాస్తులు వచ్చాయని కేజ్రీవాల్ తెలిపారు. ఆ దరఖాస్తులు కూడా ఢిల్లీ ఓటర్లు పెట్టుకున్నవి కావని, ఇతర రాష్ట్రాల్లో తమకు అనుకూలంగా ఉన్న వారిని బీజేపీ ఢిల్లీలో ఓటర్లుగా చేర్పిస్తున్నదని విమర్శించారు. ఇక బీజేపీ న్యూఢిల్లీ అభ్యర్థి పర్వేశ్ వర్మ జాబ్ క్యాంపులు నిర్వహిస్తూ బహిరంగంగా డబ్బులు పంచుతున్నారని ఆరోపించారు. ఈ విధంగా డబ్బులు పంచడం ఎన్నికల నియమావళికి విరుద్ధమని, కాబట్టి పర్వేశ్ వర్మపై ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించాలని కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయన ఇంట్లో సోదాలు జరిపి డబ్బులు సీజ్ చేయాలని తన డిమాండ్‌ను వినిపించారు.

# ఇంటర్ విద్యలో సమూల మార్పులు...

మొదటి పేజి తరువాయి



అనుగుణంగా విద్యా వ్యవస్థకు కొత్త రూపు ఇవ్వాలని ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో... తల్లిదండ్రులు, విద్యార్థులు, విద్యా రంగ నిపుణుల నుంచి అభిప్రాయ సేకరణ జరిపి, ఈ సమాచారం ఆధారంగా కొన్ని కీలక ప్రతిపాదనలు సిద్ధం చేసింది.

ప్రతిపాదనలు...

పాఠ్య ప్రణాళిక మరియు పాఠ్య పుస్తకాల పునర్విమర్శ: ప్రస్తుత ప్రపంచంలో జరుగుతున్న త్వరితగతి మార్పుల నేపథ్యంలో, పాఠ్య ప్రణాళికను నవీకరించడం అత్యంత అవసరం. కొత్త పాఠ్య పుస్తకాలు విద్యార్థులకు తాజా సమాచారం మరియు నైపుణ్యాలను అందిస్తాయి. కొత్త సబ్జెక్ట్ కాంబినేషన్లు: విద్యార్థులకు వారి ఆసక్తులకు అనుగుణంగా సబ్జెక్టులను ఎంచుకునే స్వేచ్ఛను ఇవ్వడం మంచి నిర్ణయం. ఇది వారిలో సృజనాత్మకతను పెంపొందిస్తుంది. పరీక్ష మార్కుల నమూనాలో మార్పులు: రొటీన్ అభ్యాసాన్ని తగ్గించి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధిపై దృష్టి పెట్టడం మంచి విషయం. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర బోర్డు పరీక్షలను తొలగించడం: విద్యార్థులపై ఉన్న ఒత్తిడిని తగ్గించడానికి ఇది మంచి నిర్ణయం. ఇంటర్మీడియట్ విద్యా సంస్కరణలు రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఏపీ ప్రభుత్వం విశ్వసిస్తోంది. ఈ సంస్కరణలు విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దడానికి తోడ్పడతాయని, అయితే, ఈ సంస్కరణలు విజయవంతం కావాలంటే, అన్ని వర్గాల ప్రజల సహకారం అవసరం అని రాష్ట్ర విద్యాశాఖ భావిస్తోంది. ఈ క్రమంలో తాజా ప్రతిపాదనలపై సలహాలు, సూచనలు, అభిప్రాయాలను ఆహ్వానిస్తోంది.

# మెరుగైన రెవెన్యూ సేవలందిస్తాం

మొదటి పేజి తరువాయి



వీలైనంత త్వరగా చట్టాన్ని అమల్లోకి తెస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. గవర్నర్ ఆమోదించిన భూ భారతి చట్టం బిల్లు కాపీని సచివాలయంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ మంత్రి పొంగులేటికి అందజేశారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. చరిత్రాత్మక భూ భారతి చట్టాన్ని గవర్నర్ జిష్ణుదేవవర్మ ఆమోదించడంతో వీలైనంత త్వరగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ఈ చట్టాన్ని రూపొందించామని పేర్కొన్నారు. ఇందులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరి అభిప్రాయాలను క్రోడీకరించి సామాన్యుల సంక్షేమమే ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు వివరించారు. ఈ చట్టానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వంలో కొందరి గుప్పిట్లోనే పరిమితమైన రెవెన్యూ సేవలను గ్రామస్థాయి వరకు విస్తరించడానికి తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. గ్రామాలలో రెవెన్యూ సేవలు అందించేందుకు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించబోతున్నామని, ఇప్పటికే కసరత్తు కొలిక్కి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా రెవెన్యూ విభాగం పనిచేయాలన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోందని.. రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువ చేయాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని స్పష్టం చేశారు.

ఇందిరమ్మ ఇళ్లపై ఫిర్యాదులకు ప్రత్యేక వెబ్‌సైట్

ఇందిరమ్మ ఇళ్లపై ఫిర్యాదులకు ఏర్పాటు చేసిన indirammaindlu.telangana.gov.in ప్రత్యేక వెబ్‌సైట్‌ను మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించార. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన 95శాతం పూర్తయిందని మంత్రి తెలిపారు. జీహెచ్ఎంసీలో 88శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తి వివరించారు.

# త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయి



హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో ఉంటాయని, కాంగ్రెస్ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. నిన్న సాయంత్రం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. మన పథకాలను ఇంటింటికి చెప్పాలని సూచించారు. అధికారంలోకి వచ్చిన కొన్నిరోజుల్లోనే 55 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, రూ.21 వేల కోట్ల రుణాలను రైతులకు మాఫీ చేశామని, మహాలక్ష్మి పథకం కింద రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని, ఇంకా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని సీఎం అన్నారు. జనవరి 26 నుంచి రైతు భరోసా ఇవ్వనున్నట్లు చెప్పారు. అర్హులకు త్వరలో కొత్త రేషన్ కార్డులను అందిస్తామన్నారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలకు గట్టిగా సమాధానం చెప్పాలని నేతలకు సూచించారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ ఏర్పాటైందని రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన మృతికి సంతాపం తెలిపామని, భారతరత్న ఇవ్వాలని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామని గుర్తు చేశారు. పాతబస్తీలో ప్రారంభించిన ఫ్లైఓవర్‌కు మన్మోహన్ సింగ్ పేరును పెట్టామన్నారు.

## అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చైర్‌పర్సన్‌గా అంజుబాబి జార్జ్

చండీగఢ్ : అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఏఎఫ్ఐ) చైర్‌పర్సన్‌గా అంజు బాబీ జార్జ్ నియమితులయ్యారు. గతేడాది అక్టోబర్‌లో ఎన్నికలు జరగగా బుధవారం కమిషన్ నియామకం జరిగింది. ఈ కమిషన్‌లో ఆరుగురు మహిళలు, ముగ్గురు పురుషులతో తొమ్మిది మంది సభ్యులు ఉన్నారు. అంజుబాబితో పాటు రన్నర్లు జ్యోతిర్మయి సిక్దర్, సునీతా రాణి, డిస్కస్ త్రోయర్ కృష్ణ పూనియా, హర్డిల్ ఎం.డి.వల్సమ్మ, స్టీపుల్‌ఛేజర్ సుధాసింగ్‌లు మహిళా సభ్యులుగా ఉన్నారు. 2003 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యపతక విజేత అయిన అంజుబాబి ఎఏఫ్ఐలో సీనియర్ ఉపాధ్యక్షురాలుగా బాధ్యతలు నిర్వహించారు. రెండు సార్లు ఒలింపిక్ పతకాన్ని గెలుచుకున్న నీరజ్ చోప్రాతో పాటు 3000 మీటర్ల స్టీపుల్ ఛేజర్ అవినాష్ సాబ్లే, 2002 ఆసియా క్రీడల్లో షాట్‌పుట్ బంగారు పతక విజేత బహదూర్ సింగ్ సాగులు మరో ఇద్దరు పురుష సభ్యులుగా నియమితులయ్యారు. ఏఎఫ్ఐ గత కమిషన్‌కు సాహూ చైర్మన్‌గా పనిచేశారు. సరైన ప్రక్రియ తర్వాత ఎన్నికలు నిర్వహించామని ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా పనిచేసి పదవీ విరమణ చేసిన ఏఎఫ్ఐ కోశాధికారి మధుకాంత్ తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి ఇతర నియమనిబంధనలను అనుసరించి ఐదుగురు సభ్యులు ఎన్నికయ్యారని అన్నారు. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌తో సంప్రదింపుల అనంతరం నీరజ్, సాబ్లే సహా నలుగురిని అథ్లెట్స్ కమిషన్‌సభ్యులుగా చేర్చినట్లు తెలిపారు. నీరజ్, సాబ్లే ఇద్దరూ ప్రస్తుతం అథ్లెట్లుగా కొనసాగుతుండటంతో అధిక సమయం కేటాయించలేమని అన్నారని, తర్వాత సభ్యులుగా కొనసాగేందుకు అంగీకరించారని అన్నారు.

# లాస్‌ఏంజెల్స్‌లో కార్చిచ్చు ..

లాస్‌ఏంజెల్స్ : లాస్ ఏంజెల్స్‌లో మంగళవారం మరో కార్చిచ్చు చెలరేగింది. తీరం వెంబడి నగరంలోని పసిఫిక్ పాలిసేడ్స్ పరిసరాల్లో చెలరేగిన కార్చిచ్చుతో పలు నివాసాలు దగ్ధమైన సంగతి తెలిసిందే. పదివేల మందిని ఖాళీ చేయాల్సిందిగా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఉదయం కార్చిచ్చు మొదలవగా, సాయంత్రానికి అధికారులు మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అల్టాడెనాలోని మంగళవారం సాయంత్రం 6.30గంటలకు మరో కార్చిచ్చు చెలరేగింది. ప్రముఖ హాలీవుడ్ నటులు సహా వ్యాపారవేత్తలు ఈ ప్రాంతంలో నివసిస్తుంటారు. హాలీవుడ్ నటులు టామ్ హాంక్స్, రీస్ విథర్స్పూన్, స్పెన్సర్ ప్రాట్, హెడీ మోంటాగ్‌ల నివాసాలకు మంటలు అంటుకున్నాయి. మరికొందరి నివాసాలను కూడా మంటలకు సమీపంలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. సుమారు 30,000 మంది నివాసితులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాల్సిందిగా ఆదేశించామని కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ తెలిపారు. 13,000కు పైగా నివాసాలకు ముప్పు పొంచి వుందని అన్నారు. మరికొన్నిచోట్ల కూడా కార్చిచ్చులు పుట్టచ్చని అగ్నిమాపక శాఖ అధికారులు అంచనా వేస్తున్నారని అన్నారు. ప్రజలు రోడ్ల పైకి పరుగులు తీయడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ ప్రాంతంలో రహదారులు ఇరుకుగా ఉండటం, బలమైన గాలులు వీస్తుండటంతో మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. రాత్రి వేళల్లో ఇక్కడ గంటకు 100 మైళ్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. బలమైన గాలుల కారణంగా 28,300 నివాసాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని మేయర్ కార్యాలయం తెలిపింది.

## ఆడదోమలను మగదోమలతో చంపిస్తే - సరికొత్త ప్రయోగం..!

ఆస్ట్రేలియా : దోమకాటు వల్ల వ్యాపిస్తున్న ప్రాణాంతక వ్యాధుల నుండి ప్రజలను కాపాడేందుకు ఆస్ట్రేలియాలోని మాక్వేరీ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు సరికొత్త ప్రయోగం చేశారు. ముఖ్యంగా వ్యాధులు సోకడానికి ప్రధాన కారణమైన ఆడ దోమలకు చెక్ పెట్టేలా శాస్త్రవేత్తలు కొత్త ప్రయోగంతో ముందుకొచ్చారు. ఉష్ణమండల ప్రాంతాల్లో దోమకాటు వల్ల డెంగీ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలుతున్నాయి. వాటి కట్టడి కోసం ఆస్ట్రేలియాలోని మాక్వేరీ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు సరికొత్త ప్రయోగం చేశారు. మనుషులను కుట్టే ఆడ దోమలతో సంభోగం జరిపే మగ దోమల వీర్యాన్ని విషపూరితం చేయాలని ఇలా చేయడం వల్ల పురుగుమందుల్లా ఇతర ప్రయోజనకర జాతులకు నష్టం జరగకుండానే దోమల బెడదను నివారించొచ్చని వెల్లడించారు. దీనికి సంబంధించి ఈగల్లో జరిపిన ప్రయోగంలో.. ఆడ ఈగల జీవితకాలం గణనీయంగా తగ్గిపోయినట్లు గుర్తించామన్నారు. అయితే దీనివల్ల మనుషులు, ఇతర జాతులకు ఎలాంటి హానిలేదని నిర్ధారించుకున్న తరువాతే ఆ ప్రయోగాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసే దిశగా ముందుకు వెళతామని స్పష్టం చేశారు.

# ఇండియా రైతు డిమాండ్ డే సందర్భంగా వనపర్తి కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా

### అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయు కె ఎస్)



అమరచింత వనపర్తి (జనం రిపోర్టర్ ): జనవరి 9 ని ఇండియా డిమాండ్ డే గా జరపాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏ ఐ యు కె ఎస్)జాతీయ కమిటీ పిలుపులో భాగంగా గురువారం వనపర్తి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. అనంతరం జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు కు వినతి




పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.రాజన్నఅఖిలభారత ఐక్య రైతు సంఘం జి వెంకటయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసాద్, టి యు సి ఐజిల్లా కోశాధికారి సి రాజు, జిల్లా నాయకులు గణేష్ మాట్లాడుతూ బిజెపి పార్టీ 2014 ఎన్నికల ప్రచారంలో భాగంగా రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ సిఫారసుల అనుకూలంగా మద్దతు ధరలు రైతు పెట్టుబడి పై 50% కలిపి నిర్ణయిస్తామని హామీ ఇచ్చి వచ్చిన కూడా ఇట్టే ఆమె అమలు చేయకపోగా రైతుల నడ్డి విరిచే విధంగా మూడు కార్పొరేట్ వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చారు దీనికి వ్యతిరేకంగా దేశ రైతాంగ ము ముఖ్యంగా హర్యానా, పంజాబ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల రైతులు 13 నెలలు గా ఢిల్లీలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్మిస్తే ఆ సందర్భంగా సాక్షాత్తు దేశ ప్రధానమంత్రి రైతన్న క్షమాపణ చెప్పి కార్పొరేట్ వ్యవసాయం చట్టాలను వెనక్కి తీసుకొని రైతు సంఘాల డిమాండ్ అయినటువంటి మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేసి అమలు చేస్తామని ఉద్యమ సందర్భంగా రైతులపై అయినటువంటి కేసులను రద్దు చేస్తామని, ఉద్యమ సందర్భంగా మరణించిన అమర రైతు కుటుంబాలను ఆదుకుంటామని తదితర డిమాండ్లను పరిష్కరిస్తామని రాతపూర్వకంగా ఇచ్చిన హామీని అమలు చేయకుండా మళ్లీ దొడ్డిదారిన కార్పొరేట్ చట్టాలను అమలు చేసే రకంగా కేంద్ర ప్రభుత్వం పూనుకుంటుందని ఇలాంటి రైతులు వేట విధానాలను విడనాడి రైతులకు ఇచ్చిన రాతపూర్వక హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న అజిత్ సింగ్ దల్లే వాలతో చర్చించి దీక్షను ఉపసంహరణ చేయించి ఆయన్ని కాపాడాలనీ డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారము రైతు భరోసాను 15000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి నేడు 12000 ఇస్తామని క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం చేయడం, రెండు లక్షల రూపాయల రుణమాఫీ యిలో చేయకుండా హామీలల్లో కోతలు విధించడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదన్నారు. ఇచ్చిన హామీ ప్రకారంగా ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండు పంటలకు 15వేల రూపాయల చొప్పున రైతు ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయుకేఎస్)జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా నాయకులు బి చింతలన్న, కే నరసింహ, ఆశన్న, నాగేష్ , చెన్నయ్య ,స్వామి, రాము, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనుల నాణ్యతపై ఫిర్యాదు.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు మండల పరిధిలోని రోడ్డు పనుల మరమ్మత్తులో గుత్తేదారుల అలసత్వానికి వాహనచోదకుల ప్రాణాలు పోతున్నాయని, వాహనచోదకుల ప్రాణాలని తీసేలా వ్యవహరిస్తున్న గుత్తేదారులపై చర్యలు తీసుకోవాలని పొన్నూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందే దిలీప్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని వివిధ రోడ్ల మరమత్తులు జరుగుతున్న నేపథ్యంలో గుత్తేదారుల అలసత్వానికి పొన్నూరు మండలం ఉప్పరపాలెం గ్రామానికి చెందిన యువకుడు మరణించటం గత మూడు వారాలుగా జరుగుతున్న వరుస రోడ్డు ప్రమాదాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం పొన్నూరు ఆర్%డ%బి అసిస్టెంట్ ఇంజినీర్ శ్రీనివాసరావు ను కలసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా అందే దిలీప్ మాట్లాడుతూ మరమ్మతుల ముందు రోడ్లు అద్వానంగా మాత్రమే ఉన్నాయని కానీ మరమ్మతుల పేరిట అధికారుల అలసత్వం సామాన్యుల ప్రాణాలను హరిస్తుందని, గత మూడు వారాల్లో పొన్నూరు మండల పరిధిలోని వివిధ రోడ్లపై ప్రమాదాల కారణంగా వందలాది మంది ఆసుపత్రిపాలైయ్యారని, సంక్రాంత్రికి వేలాది సంఖ్యలో ప్రజలు గ్రామాలకు వస్తారు కాబట్టి వారు ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా, తిరిగి వారివారి ఉద్యోగస్థానాలకు క్షేమంగా వెళ్లేలా చూడాలని అందుకు రోడ్డు మరమ్మత్తుల పనులను వేగవంతం చేసి, పనుల్లో నాణ్యత ఉండేలా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు సజ్జా కృష్ణబాబు, బొందలపాటి నాగేశ్వరరావు, శ్రీను, వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# : రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటో పట్టివేత.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా, పొన్నూరు కేంద్రంగా అక్రమ రేషన్ తరలిస్తున్న ఆటోను గురువారం పొన్నూరు రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.జి బి సి రోడ్డులో ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యం తో వెళుతుందన్న సమాచారంతో రూరల్ పోలీసులు పట్టణ శివారు కాపు కాసి ఆటోను రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. ఆటోను స్టేషన్ కు తరలించి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు రూరల్ ఎస్సై కిరణ్ బాబు మీడియాకు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు కార్పొరేటర్ బొంతల రాజేష్ ని పరమర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 09. గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది, ఆసుపత్రి నుండి కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు కార్పొరేటర్ బొంతల రాజేష్ ఇంటికి వచ్చిన విషయం తెలవగానే కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని ధైర్యాన్ని కల్పించినా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు ,వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన, ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి




## మదనాపూర్ ఎమ్మార్వో అబ్రహం లింకన్

మదనాపూర్ వనపర్తి జిల్లా (జనం రిపోర్టర్ ):విద్యార్థులు ఆర్థిక, అక్షరాస్యత లపై అవగాహన కలిగి ఉండాలని మదలాపురం తహసిల్దార్ అబ్రహం లింకన్ అన్నారు.మదనాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్ ను గురువారం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్వో అబ్రహం లింకన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అబ్రహం లింకన్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా ఆర్థిక అక్షరాస్యతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అలాగే బ్యాంకు సేవలను చక్కగా వినియోగించుకొని భవిష్యత్తులో అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మేనేజర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ బ్యాంకులో లభించే వివిధ ఖాతాల గురించి, చిన్నతనం నుంచే బడ్జెట్ పై, ఆర్థిక ప్రణాళిక పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ వర్క్ షాప్ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. ఆంజనేయులు, ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మదనాపూర్ ఏపిఎం కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా బాగా చదువుకుంటే బ్యాంకులలో అనేక రుణాలు అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకొని మంచిగా అభివృద్ధి చెందాలని సూచించారు. మదనాపూర్ జడ్పీహెచ్ హైస్కూల్ హెడ్మాస్టర్ మద్దిలేటి గారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా నామిని గురించి పూర్తిగా తెలుసుకోవాలి అని ఇలాంటి కార్యక్రమాలు మా పాఠశాలలో నిర్వహించడం చాలా ఆనందదాయకమని తెలిపారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ తప్పకుండా వినియోగించుకొని ఆర్థిక అక్షరాస్యత పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కానిస్టేబుల్ శివ మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా సైబర్ నేరాలు పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఏదైనా మోసానికి గురైతే తక్షణమే 1 9 3 0 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ అశోక్ మాట్లాడుతూ ఉద్గం పోర్టల్ విద్యాలక్ష్మి పోర్టల్ గురించి వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మరొక రిసోర్స్ పర్సన్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కేవైసీ, పిన్ నెంబర్లను, ఓటిపి లాంటి వివరాలను ఇతరులకు తెలియజేయకూడదని హెచ్చరించారు. ఈ శిక్షకుడు మస్తానయ్య మాట్లాడుతూ బ్యాంకులు అందించేటువంటి ఇన్సూరెన్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని మరీ ముఖ్యంగా, పి ఎం ఎస్ బి వై, పి ఎం జె జె బి వై మీ తల్లిదండ్రులకు తప్పకుండా బ్యాంకులో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. చివరిగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ బీచుపల్లి మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుంచే పొదుపు అనేది చాలా ముఖ్యమని పొదుపు చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యొక్క అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి చిన్నారులకు పలకల పంపిణీ



అమరచింత వనపర్తి (జనం రిపోర్టర్ ): అమరచింత పట్టణంలోని బీసీ కాలనీ అంగన్ వాడి పూర్వ పాఠశాల కేంద్రంలో దేశాయి ప్రకాష్ రెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో గురువారం చిన్నారులకు పలకల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు దేశాయ్ ప్రకాష్ రెడ్డి సేవాసమితి అధ్యక్షులు సయ్యద్ కలాం పాష తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని కోదండ రామాలయంలో, అయ్యప్ప స్వామి, శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే.....

### ఎమ్మెల్యే కి పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ కమిటీ అర్చకులు....





రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం నియోజకవర్గంలో ని గోదావరిఖని కోదండ రామాలయం, అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయా ఆలయంలో ఉన్నటువంటి భక్తులను ఆప్యాయంగా పలకరించుకుంటు , వారి గురించి తెలుసుకుంటు, ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు, అదేవిధంగా సంక్రాంతి శుభాకాంక్షలు కూడా తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి రామగుండం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, అన్ని ప్రాంతాల్లో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి తగినంత పెట్టుబడులు ప్రభుత్వ పెద్దల సహకారాన్ని అందిపుచ్చుకుని, రామగుండం నియోజకవర్గంను



అభివృద్ధి చేసేలా ఆ భగవంతుని ఆశీర్వాదాలు ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, సీనియర్ నాయకుకు, అయ్యప్ప స్వామి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పట్టణ, రూరల్ అధ్యక్ష ర్యాలీగా మంగ లావణ్య ఎన్నిక



అమరచింత వనపర్తి (జనం రిపోర్టర్ ):భారతీయ జనతా పార్టీ అమరచింత పట్టణ, రూరల్ నూతన అధ్యక్షురాలుగా పట్టణానికి చెందిన మంగ లావణ్య ఎన్నికయ్యారు. గురువారం నారాయణపేట జిల్లాలో జరిగిన జిల్లా కమిటీ ఎన్నికల్లో మంగా లావణ్య పట్టణ, రూరల్ అధ్యక్షురాలిగా జిల్లా, రాష్ట్ర కమిటీ ఎన్నిక చేసింది. పాలమూరు ఎంపీ డీకే అరుణ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు పగుడాకుల శ్రీనివాసులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, మంగ లావణ్య కు నియామక పత్రం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంగ లావణ్య మాట్లాడుతూ జిల్లా ,రాష్ట్ర పార్టీ నాయకులు తనపై నమ్మకం ఉంచి తనకు అప్పజెప్పిన ఈ బాధ్యతను క్రమశిక్షణతో నెరవేరుస్తానని అన్నారు. అమరచింత మండలంలో బిజెపి పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానని అన్నారు.తనను ఎంపిక చేసినందుకు జిల్లా రాష్ట్ర కమిటీ నాయకులతోపాటు అమరచింత ప్రముఖ జరీ చీరల వ్యాపారి సిరి నిర్మాత మహంకాళి శ్రీనివాసులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మంగ లావణ్య ఎన్నిక పట్ల అమరచింత మండల బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# ముగ్గుల పోటీలు మేధాశక్తి దోహదపడతాయి.... ముగ్గులు వేయడం ఆరోగ్యానికి మేలు....

### వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్, చైర్మన్ సురభి శ్రీధర్....



రామగుండం(జనం రిపోర్టర్ ): రామగుండం:జనవరి 09. ముగ్గుల పోటీలు మేదశక్తి దోహదపడతాయని, ముగ్గులు వేయడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని.వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్,సురభి శ్రీధర్ అన్నారు. గోదావరిఖని మార్కండేయ కాలనీలోని, శ్రీ లిటిల్ జూనియర్స్ ప్లే స్కూల్ ఆధ్వర్యంలో, గురువారం ప్లే స్కూల్ విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి. ముఖ్య అతిథులుగా, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్.సురభి శ్రీధర్, అంజనిపుత్ర ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ గుర్రాల సురేష్, పాఠశాల కరస్పాండెంట్ రేణిగుంట తిరుపతి, హాజరై మాట్లాడుతూ... రంగోలి అనేది సంస్కృత పదం, రంగవల్లి నుంచి వచ్చింది రంగ్? అంటే రంగు, అవల్లి అంటే వరుసలు, గీతలు అని అర్థం. ఇంటి ముందు ముగ్గు పెడితే మంచి జరుగుతుందని, ఇంట్లోకి అతిథులకు ఆహ్వానించడానికి గుర్తు అని చెప్తుంటారు. ముఖ్యంగా సిరిసంపదలనిచ్చే లక్ష్మీ దేవిని ఇంట్లోకి ఆహ్వానించినట్లు భావిస్తారు అని తెలిపారు. ముగ్గులు వేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ముగ్గులు మహిళలోని మేధాశక్తికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నిర్మల దేవి, ప్లే స్కూల్ అధ్యాపకులు సుస్మిత, స్వప్న ,వాణిశ్రీ, సుమలత, మాధవి, అనుష తో పాటు శిరీష, రంజిత్ కుమార్ యాదవ్, వెంకటేష్, కిషోర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా కురువ హరీష్ ఎన్నిక



అమరచింత వనపర్తి (జనం రిపోర్టర్ ):భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా అమరచింత మండలం కిష్టంపల్లికి చెందిన కురువ హరీష్ ఎన్నికయ్యారు. గురువారం నారాయణపేట జిల్లాలో జరిగిన జిల్లా కమిటీ ఎన్నికల్లో జిల్లా, జిల్లా కౌన్సిల్ సభ్యునిగా కురువ హరీష్ ను రాష్ట్ర కమిటీ ఎన్నిక చేసింది. పాలమూరు ఎంపీ డీకే అరుణ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు పగుడాకుల శ్రీనివాసులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, కుర్వ హరీష్ కు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ,రాష్ట్ర పార్టీ నాయకులు తనకు అప్పజెప్పిన ఈ బాధ్యతను క్రమశిక్షణతో నెరవేరుస్తానని హరీష్ అన్నారు. జిల్లాలో బిజెపి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.తనను ఎంపిక చేసినందుకు జిల్లా రాష్ట్ర కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కౌన్సిల్ సభ్యుగా హరీష్ ఎన్నిక పట్ల అమరచింత నగర శాఖ,మండల బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# జనవరి 10 నుంచి టాస్క్ ద్వారా వివిధ కోర్సులు శిక్షణకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం.....

## జనవరి 20 నుంచి శిక్షణ తరగతులు ప్రారంభం....

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...




రామగుండం(జనం రిపోర్టర్ ):.పెద్దపల్లి జనవరి 10 నుంచి టాస్క్ ద్వారా వివిధ కోర్సులు శిక్షణకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం అవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలోని నిరుద్యోగ విద్యార్థిని విద్యార్థులు ఇటీవల రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు ప్రారంభించిన టువంటి నైపుణ్యాభివృద్ధి కేంద్రం, టాస్క్ ద్వారా వివిధ కోర్సులకు సంబంధించి శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నామని తెలిపారు.ఈ శిక్షణా తరగతులలో ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు నిషినార్థులైన బోధకులచే తరగతులను నిర్వహించడం జరుగుతుందని , అంతే కాకుండా టాస్క్ కేంద్రంతో ఒప్పందం కుదుర్చుకున్న బహుళజాతి సంస్థలలో, ఉద్యోగ అవకాశాలను కూడా ఇప్పించడం కోసం జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఔత్సాహికులైన నిరుద్యోగ విద్యార్థులు అందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని, ఆసక్తి కల విద్యార్థులందరూ టాస్క్ కేంద్రానికి వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని, జనవరి 10 నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభమవుతాయని, అదేవిధంగా తరగతులు జనవరి 20 నుంచి ప్రారంభమవుతాయని ,ఇతర వివరములకు పెద్దపల్లి ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో గల టాస్క్ ఆఫీసులో సంప్రదించగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సంక్రాంతి సెలవుతో తల్లిదండ్రులకు సమావేశం

### ఎం జె పి కళాశాల ప్రిన్సిపాల్ కె ప్రసాద్



గుడిబండ (జనం రిపోర్టర్ ):ఎం జె పి గురుకుల కళాశాల నందు తల్లితండ్రులు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారుఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.ప్రసాద్ మాట్లాడుతూ సంక్రాంతి సెలవులు 10వ తేది నుండి 19వ తేదీ వరకు ప్రభుత్వం ప్రకటించిందని,అధ్యాపకులు ఇచ్చిన డైలీ హెూం వర్క్ ను చేయాలని, సెలవులు వచ్చాయి అని సరదాలో ప్రమాదకరమైన ప్రదేశాలకు వెళ్లరాదని తల్లీ దండ్రులకు ఇంటి పనుల యందు సహకరించాలని అపరిచిత వ్యక్తులతో పరిచయం వద్దని ఆత్మ గౌరవం, ఆత్మా భిమానం పెంచే విధంగా మీ ప్రవర్తన ఉండాలని విద్యార్థులకు సూచించారు జయశ్రీ,కవిత, శోభ, శైలజ పావని, సంగీత మాట్లాడుతూ ఈ కళాశాలలో అవకాశం కల్పించినందుకు సెక్రెటరీ కృష్ణ మోహన్ స కు ఋణ పడి ఉంటామని,తల్లి దండ్రుల ను ఉద్దేశించి మాట్లాడుతూ వారు దసరా,సంక్రాంతి మరియు వేసవి సెలవులు మొత్తం కలిపి 70 రోజులు మాత్రమే మీరు తల్లీదండ్రులని మిగతా రోజులంత గురువులు, ప్రిన్సిపాల్ తల్లిదండ్రులు, కంటే ఇక్కడ అందరినీ తమ బిడ్డల కంటే ఎక్కువగా చూసుకుంటున్నారని , నాణ్యమైన భోజనం రుచికరమైన ఆరోగ్య కరమైన తాజా ఆహార పదార్థాలను పెడుతున్నారని కొనియాడారు ముఖ్యంగా ప్రిన్సిపాల్ అనునిత్యము క్లాస్ రూం లు అన్ని తిరుగుతూ పర్యవేక్షిస్తున్నారు అని తెలిపారు కళాశాలలో ఉన్న విద్యా విధానం గురించి, డైలీ మెనూ, పరిశుభ్రతను ,ప్రభుత్వము కల్పిస్తున్న అమెనిటీస్, సి ఎ, సీపీ టీ, నీట్, జేఈఈ మెయిన్స్ వంటి సౌకర్యాలు కల్పించిన ప్రిన్సిపాల్ కు సెక్రెటరీ కృష్ణ మోహన్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో తల్లి దండ్రులు అధ్యాపక బృందం ఆనందంతో హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల కమిటీ చైర్మన్ కృష్ణ మూర్తి,శివలింగప్ప,శ్వేత,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

## భాష్యం పాఠశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు



రేపల్లె (జనం రిపోర్టర్ ):స్థానిక భాష్యం పాఠశాలలో సంక్రాంతి సంబరాలను ఘనంగా గురువారం నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులందరు సాంప్రదాయ దుస్తులలో పాఠశాలకు వచ్చారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. విద్యార్థులు తెచ్చినటువంటి బొమ్మలతో బొమ్మల కొలువును ఏర్పాటు చేసి పండుగ యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేసారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణా రెడ్డి మాట్లాడుతూ ఈ తరం విద్యార్థులందరికి పండుగల యొక్క విలువలు, వాటి యొక్క ప్రత్యేకతను తెలియజేయటం కోసం ప్రతి పండుగను ఘనంగా నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చివరగా భోగి మంటలతో ప్రత్యేక ఆకర్షణగా ముగించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇందిర, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రేపల్లె నియోజకవర్గం లో జోరుగా పేకాట జరుగుతుందని ప్రచారం

### తెలిసినా తెలియనట్టు కళ్ళు మూసుకుని ఉన్న పోలీస్ సిబ్బంది



రేపల్లె (జనం రిపోర్టర్ ): గత పది రోజుల నుంచి పేకాట నియోజక వర్గంలో నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ధృత రాస్ట్రుడు లా వ్యవరిస్తున్నారు అని ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు గతంలో చక్రం తిప్పిన వ్యక్తి ఈ పేకాట నిర్వహిస్తున్నాడని ప్రచారంజొరుగా జరుగుతుంది .పోలీసు ఉన్నతాధికారులకు తెలియకుండా ఉండేందుకు పేకాటను రోజుకు ప్రాంతంలో రోజుకు గ్రామంలో నిర్వహిస్తూ న్నారని ప్రజలే గగ్గో లు పెడుతున్నారు.నిర్వాహకులు అతి తెలివిగారోజుకి ఒక ఊరిలో ఈ పేకాట అడిస్తూతున్న నిర్వాకుడు.రేపల్లె ఉప్పుడి, ,పెద్ద అరవపల్లి, నగరం ఎలేటి పాలెం, వెలమ వారి పాలెం ప్రాంతంలో ఈ కోత ముక్క పేకాట నిర్వహించినట్టు ప్రచారం...ఆయా ప్రాంతాలకి కార్లులో ఆటగాళ్లను డ్రాప్ చేసి దూరంగా కార్లను పార్కింగ్ చేస్తున్న.... నైట్ బీట్ పోలీసులకు కనపడకూడా జాగ్రత్తలు తీసుకుంటున్నారు..ఒక ప్రాంతానికి కొత్తగా ఎవరైనా వస్తే ఇట్టే పట్టేసే పోలీసులు ఎందుకని ఏమర పాటుతో వున్నారు అనేది ప్రస్నార్థకం. ఈ వ్యవహారం పట్ల పోలీసులు జోక్యం చేసుకోకపోవడం వెనక ఎవరో బలమైన శక్తులు ఉన్నాయని ప్రచారం జోరుగా సాగుతుంది. దీనికి తోడు సంక్రాంతి పండుగ తీతుల్లో ఉన్న నేపథ్యంలో కోడిపందాలు వేసేందుకు నిర్వాహకులు సిద్ధమయ్యారు నగరం మండలంలోని తూర్పు పాలెం గ్రామాన్ని కోడిపందాలు వేసేందుకు బరులు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం ఒక ప్రక్క కోర్టు పోలీసులు కోడిపందాలు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ నిర్వాహకులు అవేమీ పట్టించుకోకుండా బరులు ఏర్పాటు చేస్తున్నారు

## రంగారెడ్డి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా జ్యోతి భీమ్ భరత్ గెలుపు!!!

### ఉత్తర్వు లు జారి చేసిన జాతీయ కాంగ్రెస్ కమిటీ..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి: చేవెళ్ల (జనం రిపోర్టర్ ):రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా జ్యోతి భీం భరత్ ఎన్నికయ్యారు అని పార్టీ జాతీయ కమిటీ ఢిల్లీ నుంచి ప్రకటన విడుదల చేసింది.జిల్లా వ్యాప్తంగా ఉన్న దాదాపు పది వేల మందికి పైగా సభ్యులు పాల్గొన్న ఆన్లైన్ ఎన్నికలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా జ్యోతి భీమ్ భరత్ ఎన్నికయ్యారు.ఇప్పటివరకు జిల్లా ఉపాధ్యక్షురాలు పదవిలో ఉన్న ఆమె అనతి కాలం లోనే పార్టీ అభివృద్ధికి చేసిన కృషికి ఇది దక్కిన ఫలితం అని అభిమానులు, మహిళా కార్యకర్తలు, హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఉద్యమ నేపథ్యం నుంచి ప్రజాస్వామిక రాజకీయాల్లోకి తన సహచరుడు, చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్చార్జి పామెన భీం భరత్ తో పాటు ప్రారంభించిన తన రాజకీయ ప్రస్థానం లో ఎల్లవేళలా పార్టీ అభివృద్ధికి, ముఖ్యం గా మహిళా సాధికారత సాధన తో పాటు , పార్టీ కి మహిళలకు అను సంధాన కర్తగా కీలక పాత్ర పోషించి, అందరూ మన్ననలు పొందారు. ముఖ్యంగా చాలా కాలంగా నిస్తేజంగా ఉన్న జిల్లా మహిళా కాంగ్రెస్ ను పునరుద్ధరించి, పార్టీ కార్యక్రమాల లో మహిళా ప్రాధాన్యత పెంచడం లో జ్యోతి భీం భరత్ చేసిన కృషి మరువలేనిది అని ప్రజల అభిప్రాయం. ముఖ్యంగా ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న గ్రామీణ స్థాయి, మండల స్థాయి, నియోజక వర్గ స్థాయి మహిళా కాంగ్రెస్ కమిటీ లను అందరికీ ఆమోదయోగ్యంగా పునరుజ్జీవనం చేసి, పార్టీ లో మహిళలకు సముచిత స్థానాన్ని, వారికి పార్టీ కార్యక్రమాల్లో భాగ స్వామ్యాన్ని కల్పించ డం లో జ్యోతి భీం భరత్ చేసిన కృషి కి జిల్లా అధ్యక్షురాలు పదవి వన్నె తెచ్చింది అనేది జిల్లా మహిళా కార్యకర్తల ఏకాభిప్రాయం! ఈ సందర్భంగా తనను బల పరచి , తనకి విజయం చేకూర్చిన జిల్లా లోని ప్రతి మహిళా కార్యకర్త కు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.అదే క్రమం లో తనను వెన్నంటి నడిపించి, ప్రోత్సహించిన సహచరుడు భీం భరత్ కు, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .తమ జాతీయ నాయకులు సోనియా, ప్రియాంక గాంధీ ల నాయకత్వం లో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దీవెనలతో పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, ప్రతి మహిళా కార్యకర్త కూ అందుబాటులో ఉంటానని, వినయ పూర్వకంగా తెలిపారు .

# సామాన్య ప్రజల సొంత అవసరాలకు ఉచితంగా ఇసుక సంఫరా......

### పెద్దపెల్లి జిల్లా రిజిస్టర్ ట్రాక్టర్లలో మాత్రమే సరఫరా చేయాలి....

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 09. పెద్దపల్లి సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకొని వెళ్లవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్థాయి సాండ్ కమిటి సమావేశం నిర్వహించి, నూతన ఇసుక పాలసీ ఆమోదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సంక్రాంతి తరువాత జనవరి 16 నుంచి జిల్లాలో సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకోవచ్చని అన్నారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో వినియోగించుకునేందుకు జిల్లా ప్రజలు సుల్తానాబాద్ లోని నీరుకుల్ల, గట్టెపల్లి, ముత్తారం లోని ముత్తారం, అడవి శ్రీ రాంపూర్, మంథని లోని విలోచవరం, అంతర్గాం లోని గోలివాడ ఇసుక రీచ్ లలో ఎక్కడి నుంచైనా ట్రాక్టర్లలో ఇసుక తీసుకోవచ్చని అన్నారు. ఇసుక రీచ్ ల నుంచి ఉచితంగా తీసుకునే ఇసుక సొంత అవసరాలకు మాత్రమే వాడాలని, ఈ ఇసుకను మన జిల్లా పరిధిలో మాత్రమే వాడాలని, ఎక్కడా ఇసుక డంప్ లు సృష్టించడానికి వీలు లేదని, ఇసుక డంప్ చేసి ఇతర ప్రాంతాలకు తరలించాలని చూస్తే కఠిన చర్య లు తీసుకుంటామని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుక తరలించాలని, సాయంత్రం 5 తరువాత ఇసుక తరలిస్తే సంబంధిత వాహనాలను సీజ్ చేసి మొదటి సారి 25 వేల జరిమానా, రెండవ సారి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని అన్నారు.ఇసుక తరలింపు కోసం వినియోగించే ట్రాక్టర్ ఓవర్ లోడ్ కావడానికి వీలు లేదని, డ్రైవర్ కు తప్పనిసరిగా లైసెన్సు ఉండాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడానికి వీలు లేదని , వాహనానికి తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు అన్ని వైపులా అంటించాలని కలెక్టర్ అన్నారు.జిల్లాలోని 6 ఇసుక రీచ్ లకు సంబంధిత తహసిల్దార్లు ప్రత్యేకంగా సిబ్బంది కేటాయించి, ప్రతి రోజు తరలించే ఇసుక వాహన వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు. ప్రతి వారం ఇసుక తరలింపు వివరాలను కలెక్టర్ కు సంబంధిత తహసిల్దార్లు నివేదిక అందించాలని అన్నారు. జిల్లాలోని ఇసుక రీచ్ ల నుంచి తీసుకునే ఇసుక ప్రజలకు జిల్లా యంత్రాంగం నిర్ణయించిన ధర మించకుండా విక్రయించాలని అన్నారు. ట్రాక్టర్ ఇసుక పెద్దపల్లి పట్టణ ప్రాంతంలో 1400, సుల్తానాబాద్ లో 1000, జూలపల్లిలో 1700, ఓదెల లో 1150, శ్రీరాంపూర్ లో 1100, పాలకుర్తి లో 2500, అంతర్గాం లో 1000, రామగుండంలో 2600, మంథని లో 1500, ధర్మారంలో 2300, కమాన్ పూర్ 2200, రామగిరి లో 2200 మాత్రమే విక్రయించాలని అన్నారు.జిల్లాలో ఎక్కడైనా ట్రాక్టర్ ఇసుక నిర్ణీత ధర కంటే అధికాంగా విక్రయిస్తే 08728 223318, 08728 223310 ఫోన్ నెంబర్ల ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు ఫిర్యాదు నమోదు చేస్తే సంబంధిత ట్రాక్టర్ల సీజ్ చేయడం జరుగుతుందని, మొదటి సారి 25 వేలు, రెండవ సారి 50 వేల జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 6 ఇసుక రీచ్ ల నుంచి పెద్దపెల్లి జిల్లా రిజిస్టర్ ట్రాక్టర్లు మాత్రమే ఇసుక తీసుకొని వెళ్లాలని, లారీలు, టిప్పర్లు వంటి పెద్ద వాహనాలు, ఇతర జిల్లాల ట్రాక్టర్లు వినియోగించేందుకు వీలు లేదని అన్నారు.

# సంక్రాతి పండుగకి ఉరికెళ్తున్నారా... జాగ్రత్త, పోలీస్ వారి సూచనలు పాటించండి....

### స్వీయ రక్షణ కు ఇంట్లో సీసీ కెమెరా అమర్చుకోవటం మంచిది.....



రామగుండం కమిషనరేట్ పోలీసుశాఖ హెచ్చరిక...

రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 09. సంక్రాతి పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకి, విహార యాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల, కాలనీ, అపార్టుమెంట్ వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఈ సమయం లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోనీ, ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరించగలరు అని తెలిపారు.

**ప్రజలకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసుల సూచనలు....**

ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోండి. లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోండి. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు తమతో పాటే తీసుకెళ్లాలి. సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్లు ఏర్పాటు చేసుకోండం మంచిది. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వండి, వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం.మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి, ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది. నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్, సెక్యూరిటీ గార్డ్, సర్వెంట్ గా నియమించుకోవాలి. మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్, ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు, సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి, ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన వేయాలి, ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి. ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి. ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది. మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి. ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుంది అని సీపీ తెలిపారు..

## రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ చేతులమీదుగా పద్మశాలి, గంగపుత్ర, బతుకమ్మ,నినాదం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 09. ఎమ్మెల్యే గురువారం గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రామగుండం శాసనసభ్యులు ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ చేతులమీదుగా పద్మశాలి, గంగపుత్ర సంఘాల , నూతన క్యాలెండర్లతోపాటు బతుకమ్మ న్యూస్ ఛానల్, వార్త, నినాదం నూతన క్యాలెండర్లను ఆవిష్కరించి, నియోజకవర్గ ప్రజలందరికీ మరొకమారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు అవసరమైన దిక్సూచే క్యాలెండర్ అని వారి జీవితంలో భవిష్యత్ ప్రణాళికలకు ప్రతి రూపమే క్యాలెండర్ అని, మార్గదర్శకమైన ఆలోచనతో క్యాలెండర్ ప్రచురించి, వారికి అందజేయడం నా చేతుల మీదుగా ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందని, తమ భాగస్వామ్యంలో క్యాలెండర్ ప్రచురించిన ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని బతుకమ్మ, నినాదం సంబంధిత పాత్రికేయులను ఉద్దేశించి వీరు చేర వేస్తున్న సమాచారం బాధ్యతగా, ప్రజలకు చేరుతుందని రాబోయే రోజుల్లో మరింత బాధ్యతగా వారి ప్రచురణలు జనంలోకి వెళ్లాలని నిజమైన వాస్తవాలకు ప్రతినిధులుగా మారాలని, ఈ సందర్భంగా మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ నాయకులతో పాటు పద్మశాలి సంఘం నాయకులు, గంగపుత్ర సంఘం నాయకులు, బతుకమ్మ నినాదం న్యూస్ ఛానల్, పాత్రికేయులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ధనుర్మాసం సందర్భంగా26వ పాశురం



రేపల్లె (జనం రిపోర్టర్ ):ధనుర్మాసాన్ని పురస్కరించుకొని స్థానిక ఉప్పూడి రోడ్ లో వేయించేసి ఉన్న శ్రీ లక్ష్మీ గోదా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆలయ ప్రధాన అర్చకులు తెలియజేశారు ఈ సందర్భంగా భక్తులను నిర్దేశించి శ్లోకం చెబుతూ మాలే! మణివణ్ణా! మార్గళి నీరాడువాన్‌బీ మేలైయార్ శేయ్యనగళ్ బీ వేణ్ణువన కేట్టియేల్‌బీ లతై యెల్లామ్ నడుఙ్ణ మురల్వన పాలన్న శఙ్ఞఙ్ఞళ్, పోయ్ ప్పాదు డైయనవే, శాలప్పెరుమ్ పఱైయే, పల్లాణ్ణిశైప్పారే, కోలవిళక్కె, కొడియే, వితానమే, ఆలినిలై యామ్! ఆరుళేలో రేమ్బావాయ్అనంతరం శ్లోకం యొక్క భావాన్ని వివరించారు– ఆశ్రిత వ్యామోహమే స్వరూపముగా కలిగిన ఇంద్రనీలమణి వంటి శరీరముకలవాడా! ఓ వటపత్రశాయీ! మార్గశీర్ష మాస స్నానం చేయగా వచ్చాము. మా పూర్వులున్నూ యీ స్నాన వ్రతాన్ని ఆచరించియున్నారు. ఈ వ్రతానికవసరమగు పరికరములను నిన్నర్థింపగా వచ్చాము. దయచేసి ఆలకింపుము. భూమండలమంతయు వణుకు కల్గించునట్లు ధ్వనించే పాలవంటి తెల్లనైన శఖంములు బిబి సరిగా నీ పాంచజన్యము వంటివి కావలెను. అతిపెద్దవైన పఱవంటి వాద్యములు కావలెను. మృదుమధురమైన కంఠములతో మంగళ గానాలను పాడే భాగవతులను కావాలి. వ్రతంలో ముందుకు సాగే నిమిత్తం మంగళదీపము కావాలి. వ్రాత సంకేతములుగా అనేక చాందినీలు కావాలి. లోకలన్నింటినీ నీ చిరుబొజ్జలో దాచుకుని, ఒక లేత మఱ్ఱి యాకుమీద పరుండిన నీకు చేతకానిదేమున్నది స్వామీ! కరుణించి మా వ్రతము సాంగోపాంగముగ పూర్తియగునట్లు మంగళాశాసనము చేసి వీనిని ప్రసాదింపుము.

**అవతారిక:**

ఉపాయము, ఫలము బి రెండును భగవానుడే అని నమ్మిన గోపికలు వానిని సుత్తించి, కీర్తించి ప్రసన్నుణ్ణి చేసుకొన్నారు. వ్రేపల్లెలోని పెద్దల కోరికమేరకు యీ మార్గ శీర్షవ్రతాన్ని వర్షాలు కురియటంకోసమే గోపికలు చేస్తున్నారు. పెద్దలకు ప్రతిఫలం వర్షాలు కురియటం. కానీ గోపికల వ్రతఫలం మాత్రం బి శ్రీకృష్ణ సమాగమమే! మార్గశీర్ష స్నానమనగా బి నిరంతర శ్రీకృష్ణ సంశ్లేష ఆనందంలో మునకలు వేయటమే అని అర్థం ఇలా చేసే యీ వ్రతానికి కావలసిన పరికరాలను గోపికలు యీ (ప్రాశురంలో) కోరుతున్నారు.

## మాతృభాష ద్వారానే ధారణాశక్తి సాధ్యం.

### పంచ సహస్రావధాని డాక్టర్ మేడసాని మోహన్.









పొన్నూరు(జనం రిపోర్టర్ ):విద్యార్థుల్లో మాతృభాష ద్వారానే ధారణాశక్తి పెంపు సాధ్యమవుతుందని పంచ సహస్రావధాని డాక్టర్ మేడసాని మోహన్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో విద్యార్థులకు ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ మేడసాని మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు అధ్యాపకులు చెప్పే పాఠ్యాంశాలను మనసా,వాచా, కర్మన గ్రహించాలన్నారు. విద్యార్థులందరూ చదువల సారాంశాన్ని గ్రహించాలని, చదివేకొద్దీ జ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. జ్ఞానంతో సమానమైన ఐశ్వర్యం లేదన్నారు. జ్ఞానం తెలుసుకునేకొద్దీ ఔచిత్యం పెరుగుతూనే ఉంటుందన్నారు. విద్యార్థులు నిరంతరం చదువుతూ ఉండాలన్నారు. రోజు రోజుకు జ్ఞానాన్ని పెంచుకుంటూ పోతే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు విశ్లేషణ చేసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి సత్యాన్వేషణతో కూడిన అధ్యయనశీలి ఉండాలన్నారు. జీవితంలో ఒత్తిడిని అధిగమిస్తేనే మీ భవిష్యత్తు బంగారంగా ఉంటుందన్నారు. తాను ఇప్పటికీ రోజుకు 4 నుంచి 5 గంటలు చదువుతున్నాని తెలియజేసారు. విద్యార్థులు ప్రతిరోజూ ధ్యానం చేయటం వలన ఏకాగ్రతను, జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చన్నారు. ఏకాగ్రత, ధారణశక్తికి మించిన బలం విద్యార్థులకు ఏదీ లేదన్నారు. గురువు అనుగ్రహం ఉన్న విద్యార్థులు ఏదైనా సాధిస్తారని కితాబిచ్చారు. చదువుకోవడం వలన కలిగే ప్రయోజనాలు, చదువుకోక పోతే జరిగే అనర్థాలను రామాయణం, మహాభారతంలోని సన్నివేశాలను వివరిస్తూ విద్యార్థులకు తెలియజేసారు. ప్రతి విద్యార్థి నిబద్ధతతో మనస్సును లగ్నం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ జీవితంలో వారి అంతిమ లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతనంగా రామగుండం మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన గాలేపల్లి ( గడ్డం ) తిరుపతి ని సన్మానించిన, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదాసు రేణుక.....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం: జనవరి 09.పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మురుమూరు గ్రామానికి చెందిన నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదాస్ రేణుక, రామగుండం మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైనటువంటి గాలేపల్లి (గడ్డం ) తిరుపతిని శాలువలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదాస్ రేణుక మాట్లాడుతూ.. మాపైన నమ్మకంతో రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్ గాలేపల్లి (గడ్డం) తిరుపతిని, చైర్మన్ గా, మడ్డి తిరుపతి గౌడ్ ని వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. దానిలో భాగంగానే రామగుండం మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికై గాలేపల్లి (గడ్డం )తిరుపతిని మా రామగుండం డైరెక్టర్ల తరపున శాలువాలతో సన్మానించడం జరిగిందని, అలాగే రాబోయే కాలంలో అంతర్గాం మండలంలోని రైతులకు వ్యవసాయం విషయంలో , వ్యవసాయం కు సంబంధిత బ్యాంకు రుణాల విషయంలోగాని, బ్యాంకుల రుణమాఫీ విషయంలో గాని రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న మేము ముందుండి వారి సమస్యను ఎమ్మెల్యే రాజు ఠాగూర్ దృష్టికి తీసుకువెళ్లి రైతుల సమస్యను తక్షణమే పరిష్కారం చేస్తామని, నూతనంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నిక కాబడిన నన్ను మార్కెట్ కమిటీ చైర్మన్ గాలే పల్లి(గడ్డం) తిరుపతి శాలువతో సన్మానించడం గర్వకారణంగా ఉందని మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదాసు రేణుక తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్ , గోలివాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొనగంటి సత్యనారాయణ, మంతెన మహేందర్, తోట ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి కోల రామ్మూర్తి గౌడ్, మాదాసు శ్రీనివాస్ గౌడ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నేడు తహసిల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):ఈనెల 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో3 సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండల తహసిల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళన చేపట్టనున్నట్లు జిల్లా సిపిఐ కార్యదర్శి జంగాల కుమార్ అన్నారు. గురువారం పెదకాకాని సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

# ఘనంగాఅన్నాబత్తుని సత్యనారాయణ 33 వర్ధంతి .



పొన్నూరు (జనం రిపోర్టర్ ):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఆహార పౌరసరఫరా వినియోగదారుల శాఖ మంత్రి అన్నాబత్తుని సత్యనారాయణ 33 వర్ధంతి ఘనంగా జరిగింది ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ తెనాలి పట్టణ జయప్రకాష్ నగర్ అన్నాబత్తుని సత్యనారాయణ ఘాట్ వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థిగా మున్సిపల్ ఎన్నికల్లో వార్డ్ కౌన్సిలర్ గా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన అన్నాబత్తుని సత్యనారాయణ వ్యాపార రంగంలో రైస్ మిల్లర్ గా, మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా సేవలందించారన్నారు. అన్నాబత్తుని సత్యనారాయణ 1981-1982 మధ్యకాలంలో తెనాలి పట్టణ మున్సిపల్ చైర్మన్ గా సేవలందించే క్రమంలో పట్టణాభివృద్ధి లక్ష్యసాధనలో ప్రధానంగా రోడ్ల విస్తరణకు తీసుకున్న నిర్ణయం ఓ సంచలనంగా నేటికీ తెనాలి పట్టణ ప్రజలు చెప్పుకుంటారు. ప్రధానంగా మెయిన్ రోడ్ విస్తరణకు ఆయన ఆరోజు తెనాలి పట్టణ మున్సిపల్ చైర్మన్ గా తీసుకున్న నిర్ణయం ఓ సాహసమే నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన అన్నాబత్తుని సత్యనారాయణ 1983,1985 సంవత్సరంలో తెనాలి నియోజకవర్గం శాసనసభ్యులు గా ఈ ప్రాంత ప్రజలు అన్నాబత్తుని సత్యనారాయణ గెలిపించుకున్నారు .ఈ క్రమంలో రెండవ దఫాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మంత్రివర్గంలో ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రిగా తమ సేవలను రాష్ట్ర వ్యాప్తంగా చేసిన వ్యక్తి అన్నాబత్తుని సత్యనారాయణ ప్రజా సేవకుడిగా ప్రజాస్వామ్య విలువలకు నిలువుటద్దంలా వ్యవహరించి తనదైన మార్క్ వేసిన అన్నాబత్తుని సత్యనారాయణ ఈ ప్రాంతం ప్రజలు అనునిత్యం స్మరించుకోవాలి అని కందుల వేణు వర్ధన్ తెలిపారు.

## నవ్యాంధ్ర దివ్యాంగుల

## సేవా సమితి ఆధ్వర్యంలో దివ్యాంగునికి ట్రై సైకిల్ పంపిణీ




పొదిలి (జనం రిపోర్టర్ ):నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న విషయం తెలిసిందే ఈ కార్యక్రమాలు చూసి ఇటీవల ఒక వాహన ప్రమాదంలో రెండు కాళ్లు పనిచేయని షేక్ కుద్దూస్ అనే దివ్యాంగుడు సమితి రాష్ట్ర అధ్యక్షుడు దగ్గరకు వచ్చి ట్రై సైకిల్ కావాలని అడగడం జరిగింది అడిగిన వెంటనే నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు డి ఆంజనేయులు తన సొంత ఖర్చుతో దివ్యాంగునికి ట్రై సైకిల్ తెప్పించి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి బ్రహ్మ రెడ్డి, రాధా తదితరులు పాల్గొన్నారు

## "మన బ్రతుకులు మారేది ఎన్నడు"ప్రముఖ గాయకుడు, సంఘ సేవకులు,గద్దల శశిభూషణ్ స్వరకల్పనలో

### శశి రాగాలు, వీడియో ఆడియో ఆవిష్కరణ....







రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 09. ప్రముఖ గాయకులు సంఘ సేవకులు, కోల్ బెల్ట్ ప్రాంత కళామతల్లి ముద్దుబిడ్డ, గద్దల శశిభూషణ్ స్వరకల్పనలో రూపొందించిన, మన బతుకులు మారేది ఎన్నడు, ఆడియో వీడియో యూట్యూబ్ ఛానల్ శశి రాగాలు, పేరిట బుధవారం గోదావరిఖని పట్టణంలోని కూరగాయల మార్కెట్ హెూల్ సేల్ అసోసియేషన్ అధ్యక్షులు దుండ మల్లేష్ ఆధ్వర్యంలో, ఆత్మీయుల మధ్య అంగరంగ వైభవంగా ఆవిష్కరణ జరిగింది. ప్రముఖ జర్నలిస్టు స్వచ్ఛంద సంస్థల సలహాదారులు దయానంద్ గాంధీ అధ్యక్షతన జరిగిన ఆడియో వీడియో ఆవిష్కరణ కార్యక్రమంలో గోదావరిఖని హెూల్ సేల్ కూరగాయల మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది దు%శీ%డెమల్లేశం, ప్రముఖ బుల్లితెర వెండితెర దర్శకులు దామెర శంకర్, ప్రముఖ,సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు (గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ) ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధులు, అతిథుల అందరి సమక్షంలో ఆవిష్కరించారు. సామాన్య ప్రజల బతుకులను కళ్ళకు అద్దినట్టు ఆడియో వీడియో రూపొందించిన, గాయకులు గద్దల శశి భూషణ్ ను, పలువురు అభినందించారు. ఈ ప్రాంతంలో పుట్టి పెరిగి ప్రజల ప్రధానంగా హెూల్ సేల్, కూరగాయల మార్కెట్, చికెన్,మటన్, ఫిష్ మార్కెట్ వ్యాపారులతో అవినాభావ సంబంధంతోపాటు మార్కెట్ కి వచ్చే వినియోగదారులను ఆత్మీయంగా పలకరించే గద్దల శశిభూషణ్, మరిన్ని ప్రజల బతుకులకు సంబంధించిన వీడియో ఆడియోలు చేయాలని పలువురు అతిథులు కోరారు. మన బ్రతుకులు మారేది ఎన్నడు వీడియోలో నటించిన దామెర రాజేష్ ను కూడా పలువురు అభినందించారు. ఎన్నో వ్యాయా ప్రయాసలకోర్చి ఆడియో వీడియో రిలీజ్ చేసిన గద్దల శశి భూషణ్ ను, కూరగాయల మార్కెట్ చికెన్ మార్కెట్, ఫిష్ మార్కెట్, మటన్ మార్కెట్ అసోసియేషన్ నాయకులు వ్యాపారస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు దయానంద్ గాంధీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గోదావరిఖని హెూల్ సేల్ కూరగాయల మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది, దు%శీ%డే మల్లేశం, ప్రముఖ దర్శకులు దామెరశంకర్, ప్రముఖ జర్నలిస్టు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, డైరెక్టర్ నగునూరి విజయ్ కుమార్ ,గోదావరి కళా సంఘాల సమైక్య గౌరవ సలహాదారులు కాశిపాక రాజమౌళి, ప్రధాన కార్యదర్శి మ్యాదరి వాసు, డాన్స్ మాస్టర్ బీరుక లక్ష్మణ్,మేకబిస్ట్ తిప్ప బత్తిని అంజి, మటన్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు గోలి కార్ రాము, చికెన్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు ముజాహిద్, కూరగాయల మార్కెట్, మటన్ చికెన్ ఫిష్ హెూల్ సేల్ మార్కెట్ వ్యాపారులు అసోసియేషన్ నాయకులు, నల్ల రవీందర్ ఆడెపు విటల్, కలవేని సంపత్, ఆడపు చంద్రశేఖర్ చందు, మహమ్మద్ ఖలీమ్ ఆర్వి, సాదిక్, మిట్టపల్లి మొగిలి ,వెంకటేష్ మల్లయ్య పల్లె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల పనితీరు, ప్రవర్తన, ఇతర సమాచారం, అబిప్రాయం తెలపడం కోసం క్యూఆర్ కోడ్ ద్వారా ఫీడ్ బ్యాక్ సేకరణ....

## స్కాన్ చేయండి పోలీస్ సేవలపై ప్రజా అభిప్రాయం తెలపండి....




రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 09. తెలంగాణ రాష్ట్రం లోని అన్ని పోలీస్ స్టేషన్ ల యందు ఫిర్యాదుదారుల, బాధితులకు సంబంధించి, వారి ఫిర్యాదుల పట్ల సంబంధిత పోలీస్ సిబ్బంది పని తీరు, ప్రవర్తన, స్పందించిన విధానం, పోలీస్ సిబ్బంది పట్ల ప్రజలు తమ అభిప్రాయం తెలపడం కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా క్యూఆర్ కోడ్ పద్ధతిని గురువారం డి.జి.పి వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా అందరు యూనిట్ అధికారులతో మాట్లాడి, ఈ క్యూ ఆర్ కోడ్ పద్ధతిని ప్రారంభించడం జరిగింది. డిజిపి ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ , ఐజి రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారులతో ఆన్లైన్ జూమ్ మీటింగ్ ద్వారా సమావేశం నిర్వహించి, రామగుండం పోలీస్ కమీషరేటు పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఈ క్యూఆర్ కోడ్ కు సంబందించిన పోస్టర్ లను పోలీస్ అధికారులతో కలిసి, ఆవిష్కరించి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలను జారి చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో 5 కంటే తక్కువ కాకుండా ఏర్పాటు చేయాలి. ప్రతి పోస్టర్ 3 సైజ్ లో ఉండాలి. పోలీస్ స్టేషన్ గేట్‌లోకి ప్రవేశించిన వెంటనే ప్రతి పౌరుడికి కనిపించేలా, పోలీస్ స్టేషన్




వెలుపల ఒక పోస్టర్ ఏర్పాటు చేయాలి. క్యూ ఆర్ కోడ్ పోస్టర్లు పాడవకుండా, చిరిగిన/వెలిసిపోయిన లేదా దెబ్బతిన్న చోట వెంటనే కొత్తది ఏర్పాటు చేసే బాధ్యత స్టేషన్ హౌస్ ఆఫీసర్ వహించాలి. పోలీస్ స్టేషన్ తనిఖీ చేసే అధికారులు సిటిజన్ ఫీడ్‌బ్యాక్ పోస్టర్‌లు కనిపించేలా మరియు తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చూడాలి. ప్రజలకు సులభంగా కనిపించే/సౌకర్యవంతమైన ప్రదేశాలలో, ప్రధాన కూడళ్ళ వద్ద, జనసమీకరణ ఉన్నదే ప్రాంతాల్లో క్యూఆర్ కోడ్ పోస్టర్లు ఏర్పాటు చేయాలి. ప్రజలు, ఫిర్యాదుదారులు,బాదితులు తమ అభిప్రాయాన్ని ఈ క్యూ ఆర్ కోడ్ ద్వారా సమర్పించే విధానంను సోషల్ మీడియా వేదికల ద్వారా తెలియచేయడం కోసం కమీషనరేట్, డిసిపి, ఎసిపి, సర్కిల్, ప్రతి పోలీస్ స్టేషన్ వెబ్‌సైట్‌లు, ఫేస్ బుక్ పేజీలు, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ పేజీల లో ఈ క్యూఆర్ కోడ్, దాని డైరెక్ట్ లింక్‌తో అప్‌డేట్ లను అప్లోడ్ చేయాలి అని సూచించారు. క్యూఆర్ కోడ్ ఫీడ్‌బ్యాక్ పోస్టర్ గురించి డిసిపి లు, ఎసిపిలు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌హెచ్‌ఓలు ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్‌మీడియాలో విస్తృత ప్రచారం కల్పించి, ప్రజలకు అవగాహనా కల్పించి ప్రజలలో చైతన్యం తీసుకు రావాలని సూచించారు. క్యూ ఆర్ కోడ్ సంబందించిన మైంటెనెన్సు గురించి, అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ .... పోలీసుల గురించి ప్రజల నుండి వారి అభిప్రాయాలను సేకరించడం కోసం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్యూఆర్ కోడ్ ద్వారా పిటిషన్, ఎఫ్ఐఆర్, ఇ-చలాన్ మరియు పాస్‌పోర్ట్ ధృవీకరణ మరియు పోలీస్ స్టేషన్ కి వెళ్ళినప్పుడు పోలీసు అధికారుల, సిబ్బంది ప్రతిస్పందన మరియు ప్రవర్తనపై ప్రజల ,బాదితుల అభిప్రాయం నమోదు చేయబడుతుందని, రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలో పోస్టర్లు ప్రధాన కూడళ్ళ వద్ద, జనరద్దీ గల ప్రదేశాలలో ఏర్పాటు చేయడం జరుగుతుంది. క్యూఆర్ కోడ్ ద్వారా పోలీసు సేవలపై పిటిషనర్లు , బాధితులు తమ అభిప్రాయాన్ని సులభంగా అందించడానికి అవకాశం ఉంటుంది, కావున పౌరులు ఈ క్యూ ఆర్ కోడ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోగలరు అని సిపి తెలిపారు. ఈ ఆన్లైన్ జూమ్ మీటింగ్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు, ఇన్స్పెక్టర్స్ ,సిఐ లు ఎ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ సతీష్, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లుర్ రవీందర్ , చంద్రశేఖర్ గౌడ్, కృష్ణ , శ్రీధర్, ఐటీ అండ్ కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్, ఆర్ఐ దామోదర్, సిసి హరీష్ ,ఐటి కోర్ రాము, తదితరులు పాల్గొన్నారు.









## ఏలేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



ఏలేశ్వరం,(జనం రిపోర్టర్ ):ఏలేశ్వరం, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.లక్ష్మీ తులసి మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేయడం మన బాధ్యత



అన్నారు. దీనిలో భాగంగానే సంక్రాంతి సంబరాలు జరుపుకునే విధానాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించేలా పాఠశాలను సంక్రాంతి సంబరాలు నిర్వహించమన్నారు. అనంతరం ఎస్ఎంసి చైర్మన్ కర్రోతు గాంధీ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలని,సంక్రాంతి పండుగలను ఆనందంగా జరుపుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి వైస్ చైర్మన్ కె.సూర్య కుమారి,ఉపాధ్యాయులు వెన్నా శ్రీనివాసరావు,ఎం.లోవ ప్రసాద్,ఎం. చిన్నబాబు,ఎ.సూరన్న దొర,ఎస్ఎంసి సభ్యులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మరుగున పడుతున్న గ్రామీణ క్రీడలు

## ప్రోత్సహిస్తున్న పోలీస్ శాఖ వారికి ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా అభినందనలు





ప్రత్తిపాడు,(జనం రిపోర్టర్ ):కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు హై స్కూల్ గ్రౌండ్ లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ శ్రీ విక్రమ్ పాటిల్ ఆదేశాల మేరకు ప్రత్తిపాడు పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో గ్రామీణ సంక్రాంతి సంప్రదాయ క్రీడలు పేరిట మండల స్థాయిలో కబడ్డీ పోటీ నిర్వహిస్తున్నారు. ఈ కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభరాజా ప్రారంభించారు. ఈ క్రీడల పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సత్య ప్రభరాజా, మాట్లాడుతూ మరుగున పడుతున్న గ్రామీణ క్రీడలను , సంక్రాంతి పండుగ పేరిట సంప్రదాయాలనుగుర్తు చేస్తూ , ప్రోత్సహిస్తున్న పోలీస్ శాఖ వారికి అభినందనలు అన్నారు. పోలీసు వారు నిర్వహిస్తున్న ఈ క్రీడల ద్వారా గ్రామాల్లో ప్రజలకు, యువతకు, మరి పోలీస్ శాఖ వారికి మధ్య సత్సంబంధాలు ఏర్పడతాయని ఎమ్మెల్యే అన్నారు. క్రీడల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు గెలుపోవటమును సమానంగా స్వీకరించాలని కోరారు. కార్యక్రమంలో పెద్దాపురం డి.ఎస్.పి డి.హరి రాజు, ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ సూర్య అప్పారావు, ప్రత్తిపాడు ఎస్ఐ లక్ష్మీకాంతం మరియు పెద్ద సంఖ్యలో ఎన్డీఏ శ్రేణులు పాల్గొన్నారు.

## ఫోక్స్ చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలి



ఏలేశ్వరం, (జనం రిపోర్టర్ ):ఏలేశ్వరం:మండలంలోని తూర్పు లక్ష్మీపురం గ్రామంలో గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2025 26 ఆర్థిక సంవత్సరమునకు ప్రణాళిక తయారీలో భాగంగా బాలల సభను గ్రామ




సర్పంచ్ వీరం రెడ్డి సత్య రాణి నాగ భార్గవి అధ్యక్షత గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ భార్గవి మాట్లాడుతూ విద్యార్థులకు కావలసిన అవసరాలను తెలుసుకోవడం,కిశోర వికాసం, బాలల హక్కులు,బాల్యవివాహాల నిషేధ చట్టం, ఫోక్స్ చట్టం గురించీ విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ బాలల సభ కార్యక్రమంలో ఎంపీటీసీ ఇసనగిరి శివప్రసాద్,ఐసిడిఎస్ సూపర్వైజర్, స్కూల్ చైర్మన్,అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదవాడికి ఆసరాగా తెలుగుదేశం పార్టీ
## చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా



ఏలేశ్వరం, (జనం రిపోర్టర్ ):కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గము ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా లబ్ధిదారులకు అందజేశారు. ఈరోజు ప్రత్తిపాడు టిడిపి కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గము లో వివిధ గ్రామాలకు చెందిన 11 మంది లబ్ధిదారులకు 11,46,063 రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే సత్య ప్రభ కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యప్రభ రాజా మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమ కోసమే పనిచేస్తుందని, ప్రతి పేదవాడికి ఆసరాగా, ప్రతి కుటుంబానికి




భరోసాగా ఉండాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని అన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రి పాలై, కష్టాల్లో ఉన్న కుటుంబాలను సీఎంఆర్ఎఫ్ నిధుల ద్వారా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి నియోజవర్గ ప్రజలందరికీ తరపున, లబ్ధిదారుల కుటుంబాలు తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా అన్నారు.

## హుండీ ఆదాయం 52,017 రూపాయలు



రేపల్లె (జనం రిపోర్టర్ ): స్థానిక ఇసుకపల్లి లో వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబా సమేత చెన్నమల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో గల హుండీని ఉన్నతాధికారుల ఆదేశానుసారము రేపల్లె సబ్ డివిజన్ తనిఖీదారు ఎస్ ఎకుమార్ బాబు పర్యవేక్షణలో మరియు అర్చక బృందము మరియు స్వామివారి భక్తులు గ్రామ పెద్దలు సమక్షమున కార్యనిర్వాహణాధికారి వారు మంగళవారం అయినా దీవి వెంకట అప్పలాచార్యులు మరియు దేవస్థానం సిబ్బంది హుండీని ఓపెన్ చేసి లెక్కించి నట్లు ఎస్ ఎ కుమార్ బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు మాసముల కాలవ్యవధికి ఈ హుండీ ను ఓపెన్ చేయడమైనది అందు హుండీ నందు గల కానుకలు లెక్కించగా 52,017 రూపాయలు వచ్చినవి ఆ మొత్తమును స్వామివారి బ్యాంక్ ఖాతా నందు జమ చేయడమైనది

## శోభాయ మానంగా
## శ్రీ చైతన్య పాఠశాలలో సంక్రాంతి వేడుకలు



దాచేపల్లి :(జనం రిపోర్టర్ ): సంక్రాంతి పండుగను పురస్కరించుకొని అనేక ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలల్లో విద్యార్థుల చేత సంక్రాంతి సంబరాలు పాఠశాల యాజమాన్యాలు నిర్వర్తిస్తున్నాయి, ఈ సందర్భంగా దాచేపల్లి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులచే సంక్రాంతి సంబరాలు యాజమాన్యం ఘనంగా నిర్వహించాయి, విద్యార్థులచే ముగ్గులు, రంగవల్లిలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, పండగ యొక్క ఆవశ్యకత గురించి విద్యార్థులకు తెలియపరచడంతోపాటు, విద్యార్థులతో చేయించడం జరిగింది అదేవిధంగా బాలికలకు ముగ్గుల పోటీలు పెట్టడంతో బాలికల ఉత్సాహంగా అధిక సంఖ్యలో పాల్గొని వివిధ రంగులతో ముగ్గులు పెట్టడంతో సంక్రాంతి రెండు రోజులు ముందే వచ్చిందని విద్యార్థులు మురిసిపోయారు, అదేవిధంగా బాలురుల చేత గాలిపటాలు ఎగరేయించడం, వివిధ



వస్త్రధారణతో పిల్లలను ఆకట్టుకునే విధంగా తల్లిదండ్రులు పంపించడం జరిగిందని తెలిపారు, తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు సంక్రాంతి శోభ తెలియపరిచేలా చిన్నారులతో భోగి మంటల తో చిన్నారుల ఆటపాటల నడుమ సంబరాలు జరిగాయి అనంతరం ముగ్గుల పోటీలు జరిగాయి ముగ్గుల పోటీలో విద్యార్థుల తల్లులు మహిళలు పాల్గొన్నారు సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతలు తెలుపుతూ వివిధ రకాల ముగ్గులను వేయడం జరిగింది, ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న విజేతలకు స్కూల్ యాజమాన్యం బహుమతులు అందజేశారు మొదటి బహుమతి విజేతకు రైస్ కుక్కర్, రెండవ విజాతకు వాటర్ క్యాన్, మూడవ విజేతకు సిల్వర్ కాయిన్ ను ప్రిన్సిపాల్ అనిల్ రెడ్డి అందజేశారు ,ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ తెలుగువారు అత్యంత ప్రీతి పరంగా జరుపుకునే పండుగ సంక్రాంతి అని, సంక్రాంతి యొక్క పండుగ గొప్పతనం చిన్న వయసు నుండే పిల్లలకు తెలియాలని చదువుతోపాటు పండుగల విశిష్టత కుటుంబాల యొక్క గొప్పతనం విద్యార్థులకు తెలియాలని పండుగ సంబరాలు స్కూల్లో జరపడం జరిగిందన్నారు ,ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అనిల్ రెడ్డి తో పాటు పల్నాడు రీజనల్ ఇంచార్జ్ సురేందర్,డీన్ చెన్నకేశవ,సి బ్యాచ్ ఇంచార్జ్ కనకయ్య, ప్రైమరీ ఇంచార్జ్ మౌనిక, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ చైతన్య కుమారి , పలువురు టీచర్లు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు





నందలూరు, (జనం రిపోర్టర్ ):కడప- చెన్నై జాతీయ రహదారిలోని నందలూరు కన్యక చెరువు కట్టపై గురువారం సాయంత్రం రెండు బైకులు ఢీ కొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకెళ్తే మండలంలోని నాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన సోమేశుల హరికృష్ణ (28) తన మోటారు బైకు పై కడప వైపు వెళుతుండగా మంటపంపల్లె పంచాయతీ కోనరాజు పల్లె గ్రామానికి చెందిన ఈర్ల వేణుగోపాల్, ఈర్ల రాజశేఖర్ లు నందలూరు వైపు వస్తుండగా రెండు బైకులు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ప్రమాద స్థలిలోనే సోమేశుల హరికృష్ణ మృతి చెందాడు. మృతుడు ఇటీవలే కువైట్ నుండి వచ్చినట్టు సమాచారం. కుమారుడు మృతి చెందడంతో వారి తల్లిదండ్రులు శోక సముద్రంలో మునిగిపోయారు. సమాచారం



అందిన వెంటనే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పంచనామ నిమిత్తం రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని 108 వాహనంలో చికిత్స నిమిత్తం రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గోదావరిఖని ప్రశాంత్ నగర్ లోని జ్యోతి బాపులే బీసీ వెల్ఫేర్ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ.....

### వాష్ రూమ్స్ నీటిగా లేకపోవడం తో స్కూల్ సిబ్బంది పై ఆగ్రహం...
### విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎంపి గడ్డం వంశి క్రిష్ణ.....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 09. పిల్లలు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి..తల్లి తండ్రుల పేరు నిలబెట్టాలనీ విద్యార్థులకు పలు సూచనలు చేశారు.నేటి పిల్లలే రేపటి మన



దేశ భవిష్యత్ చదువు బాగుంటే దేశం బాగుంటుంది..అభివృద్ధి చెందుతుంది.ఈ మధ్య ఆహారం విషం, కేసులు పెరిగాయి..అందుకే హాస్టల్స్ సందర్శించడం జరుగుతుంది.పిల్లలు జీవితం బాగుండాలని పిల్లల తల్లితండ్రులు ప్రభుత్వం పై ఎంతో నమ్మకం ఉండి..హాస్టల్స్ లో చేర్పిస్తేస్తారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి.ఆహారం విషం కేసులు పునరావృతం కాకుండా చూడాలి, పాఠశాలలోకొన్ని సమస్యలు ఎంపి దృష్టికి తీసుకువచ్చిన పాఠశాల యాజమాన్యంఎంపి కోట నుంచి నా సహాయ సహకారాలు అందించి సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు.

## బాధిత కుటుంబాలను ఆదుకుంటాం...
## మృతుని కుటుంబాలకు 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా



రేపల్లె (జనం రిపోర్టర్ ):తిరుపతి తొక్కిసలాటలో మరణించిన కుటుంబ సభ్యులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని తిరుపతి జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, అన్నారు. గురువారం రుయా ఆసుపత్రి మార్చురిలో ఉన్న మృతదేహాలను పరిశీలించి వారి కుటుంబాలతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ ఏకాదశి దర్శనం టోకన్ ఇచ్చు ప్రదేశం వద్ద తొక్కిసలాటలో మృతిచెందిన మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. వైకుంఠ ఏకాదశి దర్శనం టికెట్లు పొందే ప్రతి చోట సి సి కెమెరా లు ఉన్నాయని వాటిని పరిశీలించి సంఘటనపై పూర్తి విచారణ చేపడతామన్నారు. తొక్కిసలాటకు సంబంధించి సిబ్బంది నిర్లక్ష్యం ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మృతిచెందిన వారి కుటుంబానికి రూ.25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించేలా ప్రభుత్వంతో మాట్లాడతామన్నారు. ఈ సంఘటన జరగడం దురదృష్టకరమని, ఇకపై ఇలాంటి సంఘటన జరగకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటామని చెప్పారు. మృతులు తమిళనాడు, ఆంధ్ర రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నారని తెలిపారు. మృతదేహాలను ప్రత్యేక వాహనం ద్వారా వారి స్వగ్రామాలకు చేర్చడం జరుగుతుందన్నారు. రెవిన్యూ మంత్రి అనగానే సత్యప్రసాద్ తో పాటు, రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి,బ్ల్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని తదితరులు పాల్గొన్నారు.

## పంట సాగులో
## ఆధునిక పద్ధతులను పాటించి అధిక లాభాలు పొందండి
### మండల వ్యవసాయ అధికారి అరవింద్



అమరచింత వనపర్తి(జనం రిపోర్టర్ ):వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటించి రైతులు అధిక దిగుబడి పొందడంతో పాటు పంట కాలం తగ్గుతుందని అమరశింత మండలం వ్యవసాయ అధికారి ఏవో అరవిందు రైతులతో అన్నారు. గురువారం మండలంలోని ధర్మాపూర్ గ్రామపంచాయతీ దగ్గర రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ రైతులు ప్రజాప్రతినిధులు , వ్యవసాయ విస్తరణ అధికారి , హరిత హాజరు హాజరయ్యారు. వరి లో నాటువేయడానికి ,కూలీ ఖర్చులు , విత్తనం ఖర్చు తగ్గించుకోవడానికి విత్తనాన్ని నేరుగా వెదజల్లే పద్ధతిలో 8 మంది రైతులు 20 ఎకరాలలో ఎన్ ఎఫ్ ఎస్ ఎం (జాతీయ ఆహార భద్రత పథకం) క్షేత్ర ప్రదర్శన లో భాగంగా ధర్మాపూర్ గ్రామంలో వరి సాగు చేశారు.దీనివలన లాభాలు 10-15 కేజీల విత్తనం సరిపోతుంది.నారుపెంచే పని వుండదు.నాటు వేసేది వుండదు, అధిక కూలీ ఖర్చులు వుండవు.దంటుకు పిలకలు భాగా వస్తాయి.పంటకాలం 10-15 రోజులు తగ్గుతుంది..మంచి సాగు యాజమాన్య పద్ధతులు పాటిస్తే ,దిగుబడి కూడా 2-3 క్వింటాళ్ల ఎక్కువే వస్తుందని అన్నారు.కాబట్టి రైతులందరూ వచ్చే సీజన్లో ఇటువంటి పద్ధతులను అవలంభించడం ద్వారా ఖర్చు తగ్గించుకొని ఆదాయం పెంచుకోవచ్చని అరవింద రైతులకు సూచించారు. వరిలో ప్రస్తుతం నాటు వేసిన 10-15 రోజుల తర్వాత పిలకలు ఎండిపోతుంది, కాబట్టి దీనిని నివారించడానికి గాను మల్టి-కె 10 గ్రాములు, జింక్ సల్ఫేట్ 2 గ్రాములు, కార్బెండిజం మోనో 1 గ్రాము లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు స్ప్రే చేయాలన్నారు. దీనివల్ల మళ్ళీ వారం రోజుల్లో నాటు వేసిన మొలకలు మంచిగా పిలకలు వేస్తాయని రైతులకు తెలిపారు.మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అధికారి రెడ్డి తోపాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి జనసేనలో చేరికలు.





మొగల్తూరు,(జనం రిపోర్టర్ ):మండలంలోని ముత్యాలపల్లి, దారతిప్ప గ్రామాల్లో వైసీపీ నుండి జనసేన పార్టీలో 50 మంది కార్యకర్తలు గురువారం స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్ ల సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా దారతిప్ప గ్రామంలో ప్రముఖ ఆక్వా రైతు సరిపల్లి సుబ్బరాజు నాయకత్వంలో 45 మంది, ముత్యాలపల్లిలో చెన్నూరి శివాజీ నాయకత్వంలో ఐదుగురు జనసేన పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు,కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ని గుర్తించి వైసీపీ నుండి జనసేనలో చేరినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు కోలాట గోపి, సమన్వయకర్త తారక రామారావు, మండల ఉపాధ్యక్షుడు డి.సత్యనారాయణ, సర్పంచ్ అడ్డాల సూరిబాబు, దేశింశెట్టి శ్రీనివాస్, గట్టెం శ్రీనివాసు, పడవల శ్రీనివాస్ తాతాజీ, బర్రి ఏడుకొండలు, లక్కు బాబి,మైలబత్తుల రాంబాబు, ముక్కుగిరి, కడలి. మాణిక్యాలరావు దాసరి కృష్ణాజి, బొక్క.చంటి తదితరులు పాల్గొన్నారు.

## ఆయిశెట్టి సీతారామయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు -2025





గుంటూరు(జనం రిపోర్టర్ ): గుంటూరు పట్టణం తూర్పు నియోజకవర్గం నెహ్రు నగర్ 56వ డివిజన్ కార్పొరేటర్ ఆయి శెట్టి కనకదుర్గ శ్రీనివాస్ (మార్కెట్ శ్రీను) గార్ల ఆయి శెట్టి సీతారామయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నెహ్రూ నగర్ ఆరవ లైన్ లో జనవరి ఒకటవ తారీఖు నుండి ఘనంగా నిర్వహించ బడుతున్నాయి .శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి ఆశీస్సులతో శ్రీమాన్ వింజమూరి ఆకాష్ శ్రీనివాసచార్యులు వేద పండితులు గారి పర్యవేక్షణలో శ్రీ రంగనాయకి శ్రీ గోదా దేవి సహిత శ్రీ రంగనాథ స్వామి వారి ధనుర్మాస పూజలకు ఈనెల ఒకటవ తారీఖు నుండి 18వ తారీకు వరకు నిత్య కార్యక్రమాలు జరుగును. ప్రజలందరూ ఆయురారోగ్యంగా, సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వార్ల ఆధ్వర్యంలో యాగాలు హోమాలు నిర్వహించారు. ఈ రోజు ఈ సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో భాగంగా మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ స్థాయిలో మహిళలు ముగ్గుల పోటీలలో ఉత్సాహంతో పాల్గొన్నారు. గుంటూరు పట్టణ ప్రజలందరూ ధనుర్మాస పూజలకు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకోవలసినదిగా మరియు సంక్రాంతి సంబరాలలో పాల్గొనవలసిందిగా కార్పొరేటర్ ఆయిశెట్టి కనకదుర్గ శ్రీనివాస్ (మార్కెట్ శ్రీను) తెలిపియున్నారు.

## భారతదేశపు మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా జీవితం ఆదర్శనీయం .

రేపల్లె (జనం రిపోర్టర్ ):సంఘసంస్కర్త విద్యావేత్త భారతదేశపు మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా జీవితం భావితరాలకు ఆదర్శనీయమని న్యాయవాదులు ప్రజా సంఘాల నాయకులు దోవా రమేష్ రంజి మునిపల్లి సుబ్బయ్య దారం సాంబశివరావు మార్కెట్ వలి లు కొనియాడారు.గురువారం షేక్ ఫాతిమా 194వ జయంతి వేడుకలను బాపట్ల జిల్లా రేపల్లె డివిజన్ కేంద్రం తాలూకా సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆమె చిత్రపటాన్ని రేపల్లె న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కేసన వెంకట గోపాలరావు రేపల్లె పట్టణ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాది మెండు వెంకట సుబ్బారావు మార్కెట్ వలి లు ఆవిష్కరించిన అనంతరం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక ఉద్యమ విప్లవ మూర్తులు మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే దంపతులు 1852లో మహారాష్ట్ర పూణే పట్టణంలో మొట్టమొదటిగా బాలికలు కోసం ప్రత్యేక పాఠశాలను నెలకొల్పి విద్యను నేర్పుతున్న సమయంలో ఆనాటి స్త్రీ అభ్యున్నతికి వ్యతిరేకంగా ఉన్నటువంటి సమాజం వారిని అనేక విధాలుగా అవహేళనలు చేసి అవమానాలకు గురి చేసిందన్నారు. బాలికల పాఠశాల కోసం తమ సొంత ఇంటిని పాఠశాలకు త్యాగం చేసి సావిత్రిబాయి పూలే దంపతులతో పాటు ఫాతిమా దంపతులు కూడా ఆనాటి స్త్రీ విద్య కోసం పూలే దంపతుల యొక్క మహోన్నత పోరాట ఉద్యమంలో పాలుపంచుకొని అనేక క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొని స్త్రీలకు విద్యను నేర్పడంలో తమ వంతు పాత్రను పోషించారని స్పష్టం చేశారు. సమాజంలో స్త్రీల పట్ల సాంప్రదాయాలు పేరిట జరుగుతున్నటువంటి అనేక మూఢనమ్మకాలకు రుగ్మతులకు వ్యతిరేకంగా పోరాడి గొప్ప సంఘసంస్కర్తలుగా షేక్ ఫాతిమా దంపతులు మూల నివాసి జాతి ప్రజల కోసం జీవించి నేడు అనేకమంది హృదయాల్లో స్థిర స్థాయిగా నిలిచిపోయారని శ్లాఘించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జనవరి 9 ని మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో న్యాయవాదులు మహమ్మద్ రబ్బాని ఆయుఖాన్ ఏజిపి జొన్నాదుల శివ నాగరాజు ఒడుగు రాంబాబు గుంటూరు విజయ కుమారి ఎమ్మార్పీస్ జిల్లా ఉపాధ్యక్షులు నల్లూరు కిషోర్ ఎస్ సిఆర్పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెరుకూరి లక్ష్మణరావు కృపారావు మాస్టర్ కంచర్ల జాకబ్ ఈమని వెంకటేశ్వరరావు పి సుబ్బారావు కనపర్తి శ్రీనివాసరావు కర్ర బాబురావు తదితరులు పాల్గొన్నారు...

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీమతి దున్నాల భారతి లక్ష్మి గారి ప్రధమ వర్ధంతి సందర్భంగా నిరుపేదలకు భోజనం పంపిణీ



పొదిలి (జనం రిపోర్టర్ ):అమలాపురం వాస్తవ్యులు కీర్తిశేషులు స్వర్గీయ శ్రీమతి దున్నాల భారతి లక్ష్మి గారి ప్రధమ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్ధం వారి కుటుంబ సభ్యులు నలుగురికి భోజనం పెట్టాలన్న మంచి ఉద్దేశంతో ఈ రోజు హోప్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ వారికి భోజనం పంపిణీ ఏర్పాటు చేయమని తెలియజేయడం జరిగింది. ఈ భోజనాన్ని దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ మరియు హోప్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పొదిలి కాలేజీ రోడ్డులో తిరుగుతున్న నిరుపేదలకు మంచి భోజనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, బ్రహ్మ రెడ్డి, రాధా తదితరులు పాల్గొన్నారు

## రంగారెడ్డి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా జ్యోతి భీమ్ భరత్ గెలుపు!!!

### ఉత్తర్వు లు జారి చేసిన జాతీయ కాంగ్రెస్ కమిటీ..!!






రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: చేవెళ్ల (జనం రిపోర్టర్ ):రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా జ్యోతి భీం భరత్ ఎన్నికయ్యారు అని పార్టీ జాతీయ కమిటీ ఢిల్లీ నుంచి ప్రకటన విడుదల చేసింది.జిల్లా వ్యాప్తంగా ఉన్న దాదాపు పది వేల మందికి పైగా సభ్యులు పాల్గొన్న ఆన్లైన్ ఎన్నికలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా జ్యోతి భీమ్ భరత్ ఎన్నికయ్యారు.ఇప్పటివరకు జిల్లా ఉపాధ్యక్షురాలు పదవిలో ఉన్న ఆమె అనతి కాలం లోనే పార్టీ అభివృద్ధికి చేసిన కృషికి ఇది దక్కిన ఫలితం అని అభిమానులు, మహిళా కార్యకర్తలు, హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఉద్యమ నేపథ్యం నుంచి ప్రజాస్వామిక రాజకీయాల్లోకి తన సహచరుడు, చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్చార్జి పామెన భీం భరత్ తో పాటు ప్రారంభించిన తన రాజకీయ ప్రస్థానం లో ఎల్లవేళలా పార్టీ అభివృద్ధికి, ముఖ్యం గా మహిళా సాధికారత సాధన తో పాటు , పార్టీ కి మహిళలకు అను సంధాన కర్తగా కీలక పాత్ర పోషించి, అందరూ మన్ననలు పొందారు. ముఖ్యంగా చాలా కాలంగా నిస్తేజంగా ఉన్న జిల్లా మహిళా కాంగ్రెస్ ను పునరుద్ధరించి, పార్టీ కార్యక్రమాల లో మహిళా ప్రాధాన్యత పెంచడం లో జ్యోతి భీం భరత్ చేసిన కృషి మరువలేనిది అని ప్రజల అభిప్రాయం. ముఖ్యంగా ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న గ్రామీణ స్థాయి, మండల స్థాయి, నియోజక వర్గ స్థాయి మహిళా కాంగ్రెస్ కమిటీ లను అందరికీ ఆమోదయోగ్యంగా పునరుజ్జీవనం చేసి, పార్టీ లో మహిళలకు సముచిత స్థానాన్ని, వారికి పార్టీ కార్యక్రమాల్లో భాగ స్వామ్యాన్ని కల్పించ డం లో జ్యోతి భీం భరత్ చేసిన కృషి కి జిల్లా అధ్యక్షురాలు పదవి వన్నె తెచ్చింది అనేది జిల్లా మహిళా కార్యకర్తల ఏకాభిప్రాయం! ఈ సందర్భంగా తనను బల పరచి , తనకి విజయం చేకూర్చిన జిల్లా లోని ప్రతి మహిళా కార్యకర్త కు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.అదే క్రమం లో తనను వెన్నంటి నడిపించి, ప్రోత్సహించిన సహచరుడు భీం భరత్ కు, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .తమ జాతీయ నాయకులు సోనియా, ప్రియాంక గాంధీ ల నాయకత్వం లో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దీవెనలతో పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, ప్రతి మహిళా కార్యకర్త కూ అందుబాటులో ఉంటానని, వినయ పూర్వకంగా తెలిపారు .

## అక్రమ రేషన్ నిల్వలు గుర్తింపు.. కేసు నమోదు.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు మండలం మామిళ్ళ పల్లి గ్రామంలో మిరియాల రేణుకయ్య ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యం 9. 83 క్వింటాళ్లు ను గురువారం సమాచారం మేరకు పొన్నూరు సివిల్ సప్లై అధికారి వెంకట్రావు తనిఖీలలో గుర్తించారు. మిరియాల రేణుకయ్య పై 6కేసు నమోదు చేసి చర్యలు తీసుకోనున్నట్లు సివిల్ సప్లై అధికారి మీడియాకు తెలిపారు. బియ్యాన్ని సివిల్ సప్లై గోడౌన్ కు తరలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# మండలంలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు సాంప్రదాయ వేషధారణలతో అలరించిన విద్యార్థులు




నందలూరు, (జనం రిపోర్టర్ ): మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలు జయలలిత కుమారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకలకు హాజరయ్యారు. విద్యార్థినులు అందమైన రంగవల్లికలు తీర్చిదిద్దారు. హరిదాసు వేషధారణలో ఆమంచి సుబ్రమణ్యం, బుడబుక్కల వారి వేషధారణలో గోర్ల నాని, సోదెమ్మ వేషధారణలో జంగిడి కళ్యాణీల ప్రదర్శనలు, భోగి మంటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఖాదర్ బాషా, డాక్టర్ మీసరగండ నాగేంద్రప్రసాద్, శిల్పి ఆనందాచారి, జి.వి. ప్రసాదరావు, గంగనపల్లి వెంకటరమణ, రవి కుమార్ రెడ్డి, నాగిశెట్టి లక్ష్మీనారాయణ, తులసీ స్వర్ణలత, విజయ కుమారి, గీత, రమణమ్మ, జ్యోతి ప్రియ, గౌరీ, పాలేటి సుబ్బరాయుడు, మస్తాన్, గొంటుముక్కల వెంకటరమణ, ఆర్. వి. రమణమ్మ, ప్రమీల రాహేల్, షాకీర్ హుస్సేన్, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

### విస్డం పాఠశాలలో సంక్రాంతి సంబరాలు





ముందస్తు సంక్రాంతి సంబరాలు విస్డం పాఠశాలలో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. గురువారం నాడు మండలంలోని గురజాడ నగర్ లో గల పాఠశాలలో యాజమాన్యం స్కూల్ విద్యార్థులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు హరిదాసు గంగిరెద్దు రైతు పల్లి పడుతూ వేషధారణలతో అలరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు వలిమి రాదా మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే పండుగలలో సంక్రాంతి పండుగ ముఖ్యమైనదని, పల్లెలలో దాన్యరాశులతో వర్ధిల్లుతాయని తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమాల అనంతరం విద్యార్థులకు అరటి ఆకుల మీద తేనేటి విందు సమకూర్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ ఐ త్రినాధ్ ఆరోపణలు ఆవాస్తవం.



మొగల్తూరు,(జనం రిపోర్టర్ ):పేరుపాలెం కనకదుర్గ యువజన సంఘం సభ్యులు తన భూమికి వెళ్ళే రహదారి ని కబ్జా చేశారంటూ ఎస్ ఆర్ ఐ పాలా త్రినాద్ చేస్తున్న ఆరోపణలు అవాస్తవం అని యువజనసంఘం ఖడించింది. ఆసంఘ అద్యక్ష, ఉపాధ్యక్షులు కారాని ధర్మారాజు, తిరుమాని గణపతి, కార్యదర్శి జగదీష్ లు గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సుమారు 40 సంవత్సరాల క్రితం యువజన సంఘానికి పెనుబోతు లక్ష్మణస్వామి నుండి య.1.93 సెంట్లు భూమిని కొనుగోలు చేశామని ఈభూమికి రైతులంతా సొంతంగా పంటబోదె తవ్వుకున్నారన్నారు. ఈభూము లకు చెందిన పంట బోదె ఇరిగేషన్ పరిధిలోనే లేదన్నారు. యువజన సంఘం భూమికి ఇటీవల ఫెన్సింగ్ వేసుకోవడం జరిగిందని అయితే పాలా త్రినాధ్ యువజన సంఘం భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తూ రాత్రి సమయంలో ఫెన్సింగ్ తొలగించి అందుల్లో గల సరుగుడు చెట్లును ఆయన అనుచరులతో నరికించి తమకు నష్టం కల్పించాలని అన్నారు. ఈసమావేశంలో పెనుబోతు దుర్గారావు, ధర్మరాజు, నాగేశ్వరరావు, తిరుమాని సుబ్బారావు, సత్యనారాయణ, వీర రాఘవులు, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరులో అర్చకుడి పై దాడిని ఖండిస్తూ ఆందోళన.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో నాగేంద్ర స్వామి గుడి అర్చకుడు నూతలపాటి నాగేశ్వర శర్మ ను గత మంగళవారం రాత్రి ఓ యువకుడు అకారణంగా దాడి చేసిన నేపథ్యంలో గురువారం బ్రాహ్మణ మహాసభ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ ఆందోళన నిర్వహించారు. భారతీయ సంస్కృతికి ప్రతిబింబాలైన బ్రాహ్మణ సమాజంపై దాడి చేయటం వారు ముక్కుమ్మడిగా ఖండించారు. స్థానిక శంకర్ మఠం దేవస్థానం నుండి తెల్లగపాలెం రామమందిరం వద్దకు ర్యాలీ ప్రదర్శన చేసి దాడి చేసిన యువకుడిని అరెస్టు చేయాలని ,జై శ్రీరామ్, జై శ్రీరామ్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం జి బి సి రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. బ్రాహ్మణ సమాజ నాయకులు మాట్లాడుతూ అకారణం పూజారిపై దాడి చేసి బెదిరించటం సమంజసం కాదని వారు ఆరోపించారు. శిశువు పుట్టిన దగ్గరనుంచి పెళ్లి ఈడు మరణించే వరకు బ్రాహ్మణ అవసరాన్ని గుర్తించిన సమాజం బ్రాహ్మణులపై ఎంతో అన్యోన్యంగా ప్రేమగా స్నేహితుల వలె కలిసిమెలిసి ఉంటారని చిన్న వివాద కారణంగా దాడి చేయడం సభ్య సమాజం కి సిగ్గుచేటుగా వారు అభివర్ణించారు. జి బి సి రోడ్డుపై గంటపాటు ఆందోళన చేపట్టి న్యాయం జరిగే వరకూ ఆందోళన కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.

## గంగ్యడా గ్రామ మాజీ సర్పంచ్ మల్లేష్ ఫామ్ హౌస్ లో పేకాట స్థావరాలపైన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు..!!

### జిల్లా ఎస్పీ కె . నారాయణ రెడ్డి, ఐపీఎస్.!!.



వికారాబాద్ జిల్లా ప్రతినిధి:(జనం రిపోర్టర్ ): వికారాబాద్ జిల్లా లోని నవాబుపేట్, బషీరాబాద్ మండలంలో జిల్లా ఎస్పీ కె నారాయణ రెడ్డి, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు ఆద్వర్యంలో జిల్లా లోని నవాబ్ పేట్ మరియు బషీరాబాద్



పోలీస్ ల పరిధిలలో ఉన్న పేకాట స్థావరాలపైన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి, జిల్లా వ్యాప్తంగా మొత్తం 2 పేకాట కేసులు నమోదు చేసి లి(25) మందిని అదుపులోకి తీసుకోని 3,81,830 /- రూపాయలు, 27 సెల్ ఫోన్స్ సిజ్ చేయడం జరిగింది. అట్టి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.జిల్లా టాస్క్ఫోర్స్ అధికారులు నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగ్యాడ గ్రామ శివారులో ఉన్న మల్లేశం ( గంగ్యాడ మాజీ సర్పంచ్) ఫామ్హౌస్లో పేకాట స్థావరం పైన దాడి చేసి పేకాట ఆడుతున్న 20 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుండి 3,26,510/-రూపాయల నగదు,22సెల్ ఫోన్లు,05 కార్లు మరియు 06 మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఇట్టి విషయం పైన నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది. బషీరాబాద్ పీఎస్ పరిధిలోని బషీరాబాద్ మండలం నవాల్గ గ్రామంలో జిల్లా టాస్ఫోర్స్ బృందం పేకాట స్థావరం పైన దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న 05 గురు వ్యక్తులను పట్టుకొని వారి నుండి 55,320/- రూపాయల నగదు మరియు 05 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.జిల్లాలో ఎక్కడైనా పేకాట ఆడిన, ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా లు చేసిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని జిల్లాఎస్పీ తెలిపినారు. జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు ని సెల్ నెంబర్ 8712670022 ద్వారా సంప్రదించవచ్చు అని ఎస్పీ తెలిపారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## కబడ్డీ టోర్నమెంట్ ను ప్రారంభించిన వికారాబాద్ మునిసిపల్ చైర్పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ): ప్రతి ఒక్కరూ చిన్నతనం నుంచే విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ఈరోజు ఆమెచూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ( ఏ కె ఎఫ్ ఐ )... వికారాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని బ్లాక్ గ్రౌండ్లో నిర్వహించిన బాల బాలికల సబ్ జూనియర్ లెవెల్ కబడ్డీ టోర్నమెంట్ మరియు సెలక్షన్స్ ను మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థ సుధాకర్ రెడ్డితో కలిసి చైర్ పర్సన్



చిగుళ్లపల్లి మంజుల రమేష్టాటాస్ వేసి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నేనావత్ పరశురాం నాయక్ మాట్లాడుతూ.. టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన టీమ్ కు రూ.10,000 బహుమతి, రన్నర్ గా గెలిచిన టీమ్ కు రూ.5,000 బహుమతి అందజేయడం జరుగుతుందని అన్నారు. అలాగే వీరిలో అబ్బాయిల నుంచి 12 మందిని, అమ్మాయిల నుంచి 12 మందిని సెలెక్ట్ చేసి స్టేట్ స్థాయి కబడ్డీ పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. అలాగే స్టేట్ స్థాయి కబడ్డీ పోటీలు వచ్చే నెల వికారాబాద్ జిల్లాలోనే నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథం సత్యనారాయణ, కిసాన్ సేల్ జిల్లా అధ్యక్షుడు రత్నారెడ్డి, నాయకులు వెంకటరెడ్డి, మాలే లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆనంద్, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ ముదిరాజ్, బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విద్యాశాఖ కార్యదర్శిగా యోగితా రాణా..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):విద్యాశాఖ సెక్రెటరీగా సీనియర్ ఐఏఎస్ అధికారిణి యోగితా రాణా నియమితులయ్యారు 2003 ఐఏఎస్ బ్యాచ్కు చెందిన రాణా.. ప్రస్తుతం సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శిగా భాద్య తలు నిర్వహిస్తున్నారు. అయితే విద్యాశాఖ సెక్రెటరీగా ఉన్న బుర్రా వెంకటేశంను రాష్ట్ర ప్రభు త్వం గతేడాది డిసెంబర్లో టీజీపీఎస్సీ చైర్మన్గా నియ మించింది. దీంతో ఎన్, శ్రీధర్కు అదనపు బాధ్య తలు అప్పగించారు. తాజాగా యోగితా రాణాను సెక్రెటరీగా నియమించడం తో శ్రీధర్ను ఆ బాధ్యతల నుంచి విద్యాశాఖ రిలీవ్ చేసింది.కాగా, ఎన్. శ్రీధర్కు గనుల శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. అదేవిధంగా 2006 బ్యాచ్కు చెందిన కే. సురేంద్ర మోహన్ను రవాణా శాఖ కమిషనర్గా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఈరోజు ఆదేశాలు జారీచేశారు. యోగితా రాణా.. 2003 బ్యాచ్కు చెందిన ఐఏఎస్ అధికారిణి. 2002లో సివిల్ సర్వీసెస్లో మూడో ప్రయ త్నంలో ఐఆర్టీఎస్కు ఎంపికయ్యారు. 2003లో సివిల్స్లో నాలు గో ప్రయత్నంలో ఐఏఎస్కు ఎంపికయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు కేటాయించ డంతో విశాఖ జిల్లాలో ఏడాదిపాటు శిక్షణ తీసుకున్నారు. అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్గా, రంపచోడవరం ఐటీడీఏ పీఓగా పనిచేశా రు. ఆ తర్వాత యూఎన్ డీపీలో మూడున్నరేండ్లు బాధ్యతలు నిర్వహించారు. 2017లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్గా పనిచేస్తూ 'ఈ-నామ్' అమలులో జాతీయ స్థాయిలో ప్రధాని మోదీ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు.

## నమ్మకంతో ఇచ్చిన పదవికి వన్నె తేవాలి



రేపల్లె (జనం రిపోర్టర్ ):మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మీపై నమ్మకంతో బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి గా కృష్ణా రెడ్డి ని నియ మించి నందుకు ఆ పదవికి వన్నె తేవాలని మాజీ వైఎస్ఆర్సీపీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చిమ ట బాలాజి అన్నారు .గురువారం కృష్ణా రెడ్డి స్వగృహంలో వైఎస్ఆర్సీపీ కార్యకర్త నాయకులు దు శ్యలువ పూలమాలలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ.జిల్లాలో వైఎస్ఆర్సీపీ కార్యకర్త నాయకులను సమన్వయ పరుచుకొని జిల్లా అధ్యక్షులు ఆదేశాలతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు .ఒకే దారిలో పోకుండా అందరినీ కలుపు కొని రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ విజయానికి శక్తి వంచన లేకుండా సై నికు నివలె పని జేసి జగనన్న మీపై పెట్టు కున్న నమ్మ కాని నిలపెట్టలని కోరేరు. కృష్ణారెడ్డి నీ అభి నందించివారిలో కారేటి శేషగిరి నీలా నంచార య్య.పరెం శ్రీనివాసరావు. లియా కత్ బాషా అబ్దుల్ కుద్ధష్,చదలవాడ శ్రీనివాసరావు.తది తరులు పాల్గొన్నారు

## సంక్రాంతికి టీజీఎస్ఆర్టీసీ సన్నద్ధం..!!



సంక్రాంతి నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) పూర్తి స్థాయిలో సన్నద్ధమైంది. ఈ పండుగకు 6432 ప్రత్యేక బస్సులను నడపాలని యాజమాన్యం ఇప్పటికే నిర్ణయించింది. ప్రధానంగా ఈ నెల 10, 11, 12 తేదిల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఆయా రోజుల్లో రద్దీ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచేలా ప్లాన్ చేసింది. అలాగే, ఈ నెల 19, 20 తేదిల్లో తిరుగు ప్రయాణ రద్దీకి సంబంధించి తగిన ఏర్పాట్లు చేసింది. వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):హైదరాబాద్ లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్బీ, బోయిన్పల్లి, గచ్చిబౌలి, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం పండల్స్, షామియానాలు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయనుంది. సంక్రాంతి పండుగకు నడిపే ప్రత్యేక బస్సులకు రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం 1.50 వరకు టికెట్ ధరలను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం సవరించింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు తిరిగే స్పెషల్ బస్సులకు మాత్రమే సవరించిన చార్జీలు వర్తిస్తాయి. ఈ నెల 10, 11, 12 తేదిలతో పాటు తిరుగు ప్రయాణ రద్దీ ఎక్కువగా ఉండే 19, 20 తేదిల్లో మాత్రమే సవరించిన చార్జీలు అమల్లో ఉంటాయి. స్పెషల్ బస్సులు మినహా రెగ్యూలర్ బస్సుల్లో సాధారణ చార్జీలే అమల్లో ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వ మహాలక్ష్మి పథకంలో భాగంగా సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం యథావిధిగా అమల్లో ఉంటుంది.ప్రధాన పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతోంది. తిరుగు ప్రయాణంలో స్పెషల్ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ ఏమాత్రం లేనప్పటికీ.. రద్దీ ఉన్న రూట్లలో ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఖాళీ బస్సులను త్వరతగతిన సంస్థ వెనక్కి తెప్పిస్తుంది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా వాటిని ఆయా రూట్లలో నడిపిస్తుంది. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులు, నిర్వహణ మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 1.50 వరకు టికెట్ ధరలను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం ఈ సంక్రాంతికి కేవలం 5 రోజులు పాటు టికెట్ ధరలను టీజీఎస్ఆర్టీసీ సవరించింది. టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ ను వెబ్ సైట్ లో చేసుకోవాలని యాజమాన్యం తెలిపింది. సంక్రాంతి ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 సంప్రదించాలని సూచించింది.

## ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా వనజ అశోక్



కుత్బుల్లాపూర్ (జనం రిపోర్టర్ ):కుత్బుల్లాపూర్ : తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రయివేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా జగద్గిరిగుట్ట అశోక్ మెమోరియల్ చాణక్య విద్యా సంస్థల కరస్పాండెంట్ ఆల్వాల వనజ అశోక్ నియమితులయ్యారు. బుధవారం బహదూర్ పల్లిలోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన ట్రస్మా రాష్ట్ర కమిటీ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో వనజ పేరును ప్రకటించి రాష్ట్ర కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు..

### కరస్పాండెంట్ స్థాయి నుండి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వరకు....

జగద్గిరిగుట్ట అశోక్ మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ స్థాయి నుండి కుత్బుల్లాపూర్ మండలం గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాల కరస్పాండెంట్ అసోసియేషన్ (క్యూఎంఆర్ఎస్ సి ఏ ) ప్రధాన కార్యదర్శి గా, మండల అధ్యక్షురాలుగా, ట్రస్మా మేడ్చల్ జిల్లా జాయింట్ సెక్రటరీగా, జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఇలా ఒక మహిళ కరస్పాండెంట్ గా ఉంటూ అంచలంచెలులుగా ఎదుగుతూ నేడు రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వనజ అశోక్ మాట్లాడుతూ...తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా పదవి అప్పగించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్తశుద్ధితో పాఠశాలల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర కమిటీతో కలిసి పనిచేస్తానని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ప్రమాణం చేసిన వనజకు పలువురు కరస్పాండెంట్లు అభినందనలు తెలిపారు.

## హైకోర్టులో కేటీఆర్ లంచ్ మోషన్ పిటిషన్

తెలంగాణ : బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హైకోర్టులో లంచ్మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఆయన పిటిషన్ విచారణకు ఉన్నత న్యాయస్థానం అనుమతించింది. ఏసీబీ విచారణకు తన న్యాయవాదిని అనుమతించాలని కోరుతూ హైకోర్టులో కేటీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. గురువారం విచారణకు రావాలని ఏసీబీ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఈనెల 6 న కేటీఆర్ను ఏసీబీ విచారించాల్సి ఉంది కానీ.. తన న్యాయవాదిని అనుమతించకపోవడంతో హాజరుకాలేనంటూ.. ఆయన ఏసీబీ కార్యాలయానికి వచ్చి తిరిగి వెళ్లడంతో విచారణ జరగలేదు. దీంతో ఏసీబీ అధికారులు అదేరోజు ఆయనకు మరోసారి నోటీసులు జారీ చేశారు. ఈ నెల 9న (గురువారం) విచారణకు హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు.

## గంగానదిలో మట్టిని తవ్వడం పర్యావరణ నేరం



లక్నో : కుంభమేళా పేరుతో యుపి ప్రభుత్వం గంగానదిలో మట్టిని తవ్వి, అమ్ముకుంటోందని సమాజ్వాది పార్టీ చీఫ్ అఖిలేష్యాదవ్ బుధవారం దుయ్యబట్టారు. ఇది పర్యావరణ నేరమని మండిపడ్డారు. కుంభమేళా కోసం గంగానదిలో మట్టిని తవ్వుతున్న వార్తల ఫొటోలను ఎక్స్లో పోస్ట్ చేశారు. ''నదులు తమ దారులను తామే సృష్టించుకుంటాయనడానికి చరిత్ర సాక్ష్యం. తమ ప్రవాహాన్ని కొనసాగించేందుకు నదులు సహజంగా, స్వయంగా మార్గాన్ని ఏర్పరుచుకుంటాయి. ఈ భౌగోళిక సత్యాన్ని అంగీకరించకుండా నదుల ప్రవాహాన్ని తారుమారు చేయడం పర్యావరణ నేరం'' అని ఆ ఫోటోలకు జత చేశారు. మహాకుంభమేళా పేరుతో ప్రయాగ్రాజ్లో గంగానదిలో తవ్వకాలు చేపట్టడం వెనుక ఉద్దేశ్యం.. వారి సొంత వ్యక్తులకు కాంట్రాక్టులు అప్పగించి, అవినీతి ద్వారా డబ్బు సంపాదించేందుకేనని అన్నారు. నదుల ప్రవాహం ప్రకృతి సిద్ధంగా ఉండాలని, ఇష్టానుసారంగా మట్టిని తవ్వడం, ప్రవాహాన్ని మార్చడం సరికాదని అన్నారు. ఇది పర్యావరణ నేరం, అనుచిత చర్య అని అన్నారు. యుపిలో మహాకుంభమేళా జనవరి 13 నుండి ఫిబ్రవరి 26 వరకు జరగనుంది.

## అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చైర్పర్సన్గా అంజుబాబి జార్జ్



చండీగఢ్ : అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎఎఫ్ఐ) చైర్పర్సన్గా అంజు బాబీ జార్జ్ నియమితులయ్యారు. గతేడాది అక్టోబర్లో ఎన్నికలు జరగగా బుధవారం కమిషన్ నియామకం జరిగింది. ఈ కమిషన్లో ఆరుగురు మహిళలు, ముగ్గురు పురుషులతో తొమ్మిది మంది సభ్యులు ఉన్నారు. అంజుబాబితో పాటు రన్నర్లు జ్యోతిర్మయి సిక్దర్, సునీతా రాణి, డిస్కస్ త్రోయర్ కృష్ణ పూనియా, హర్డిల్ ఎం.డి.వల్సమ్మ, స్టీపుల్ఛేజర్ సుధాసింగ్లు మహిళా సభ్యులుగా ఉన్నారు. 2003 ప్రపంచ ఛాంపియన్షిప్లో కాంస్యపతక విజేత అయిన అంజుబాబి ఎఎఫ్ఐలో సీనియర్ ఉపాధ్యక్షురాలుగా బాధ్యతలు నిర్వహించారు. రెండు సార్లు ఒలింపిక్ పతకాన్ని గెలుచుకున్న నీరజ్ చోప్రాతో పాటు 3000 మీటర్ల స్టీపుల్ ఛేజర్ అవినాష్ సాబ్లే, 2002 ఆసియా క్రీడల్లో షాట్పుట్ బంగారు పతక విజేత బహదూర్ సింగ్ సాగులు మరో ఇద్దరు పురుష సభ్యులుగా నియమితులయ్యారు. ఎఎఫ్ఐ గత కమిషన్కు సాహూ చైర్మన్గా పనిచేశారు. సరైన ప్రక్రియ తర్వాత ఎన్నికలు నిర్వహించామని ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా పనిచేసి పదవీ విరమణ చేసిన ఎఎఫ్ఐ కోశాధికారి మధుకాంత్ తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి ఇతర నియమనిబంధనలను అనుసరించి ఐదుగురు సభ్యులు ఎన్నికయ్యారని అన్నారు. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్తో సంప్రదింపుల అనంతరం నీరజ్, సాబ్లే సహా నలుగురిని అథ్లెట్స్ కమిషన్సభ్యులుగా చేర్చినట్లు తెలిపారు. నీరజ్, సాబ్లే ఇద్దరూ ప్రస్తుతం అథ్లెట్లుగా కొనసాగుతుండటంతో అధిక సమయం కేటాయించలేమని అన్నారని, తర్వాత సభ్యులుగా కొనసాగేందుకు అంగీకరించారని అన్నారు.

## లాస్ఏంజెల్స్లో కార్చిచ్చు ..



లాస్ఏంజెల్స్ : లాస్ ఏంజెల్స్లో మంగళవారం మరో కార్చిచ్చు చెలరేగింది. తీరం వెంబడి నగరంలోని పసిఫిక్ పాలిసేడ్స్ పరిసరాల్లో చెలరేగిన కార్చిచ్చుతో పలు నివాసాలు దగ్ధమైన సంగతి తెలిసిందే. పదివేల మందిని ఖాళీ చేయాల్సిందిగా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఉదయం కార్చిచ్చు మొదలవగా, సాయంత్రానికి అధికారులు మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అల్టాడెనాలోని మంగళవారం సాయంత్రం 6.30గంటలకు మరో కార్చిచ్చు చెలరేగింది. ప్రముఖ హాలీవుడ్ నటులు సహా వ్యాపారవేత్తలు ఈ ప్రాంతంలో నివసిస్తుంటారు. హాలీవుడ్ నటులు టామ్ హాంక్స్, రీస్ విథర్స్పూన్, స్పెన్సర్ ప్రాట్, హెడీ మోంటాగ్ల నివాసాలకు మంటలు అంటుకున్నాయి. మరికొందరి నివాసాలను కూడా మంటలకు సమీపంలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. సుమారు 30,000 మంది నివాసితులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాల్సిందిగా ఆదేశించామని కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ తెలిపారు. 13,000కు పైగా నివాసాలకు ముప్పు పొంచి వుందని అన్నారు. మరికొన్నిచోట్ల కూడా కార్చిచ్చులు పుట్టచ్చని అగ్నిమాపక శాఖ అధికారులు అంచనా వేస్తున్నారని అన్నారు. ప్రజలు రోడ్ల పైకి పరుగులు తీయడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ ప్రాంతంలో రహదారులు ఇరుకుగా ఉండటం, బలమైన గాలులు వీస్తుండటంతో మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. రాత్రి వేళల్లో ఇక్కడ గంటకు 100 మైళ్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. బలమైన గాలుల కారణంగా 28,300 నివాసాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని మేయర్ కార్యాలయం తెలిపింది.

## ఆడదోమలను మగదోమలతో చంపిస్తే - సరికొత్త ప్రయోగం..!



ఆస్ట్రేలియా : దోమకాటు వల్ల వ్యాపిస్తున్న ప్రాణాంతక వ్యాధుల నుండి ప్రజలను కాపాడేందుకు ఆస్ట్రేలియాలోని మాక్వేరీ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు సరికొత్త ప్రయోగం చేశారు. ముఖ్యంగా వ్యాధులు సోకడానికి ప్రధాన కారణమైన ఆడ దోమలకు చెక్ పెట్టేలా శాస్త్రవేత్తలు కొత్త ప్రయోగంతో ముందుకొచ్చారు. ఉష్ణమండల ప్రాంతాల్లో దోమకాటు వల్ల డెంగీ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలుతున్నాయి. వాటి కట్టడి కోసం ఆస్ట్రేలియాలోని మాక్వేరీ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు సరికొత్త ప్రయోగం చేశారు. మనుషులను కుట్టే ఆడ దోమలతో సంభోగం జరిపే మగ దోమల వీర్యాన్ని విషపూరితం చేయాలని ఇలా చేయడం వల్ల పురుగుమందుల్లా ఇతర ప్రయోజనకర జాతులకు నష్టం జరగకుండానే దోమల బెడదను నివారించొచ్చని వెల్లడించారు. దీనికి సంబంధించి ఈగల్లో జరిపిన ప్రయోగంలో.. ఆడ ఈగల జీవితకాలం గణనీయంగా తగ్గిపోయినట్లు గుర్తించామన్నారు. అయితే దీనివల్ల మనుషులు, ఇతర జాతులకు ఎలాంటి హానిలేదని నిర్ధారించుకున్న తరువాతే ఆ ప్రయోగాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసే దిశగా ముందుకు వెళతామని స్పష్టం చేశారు.

## సంక్రాంతి వేళ కొత్త సినిమాల టిక్కెట్ రేట్లపై
## ఏపీ హైకోర్టు సంచలన తీర్పు




అమరావతి : సంక్రాంతి వేళ విడుదల కానున్న కొత్త సినిమాల టిక్కెట్ రేట్లపై ఏపీ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. సినిమాల టికెట్ రేట్లను 14 రోజులు పెంచుకోవడానికి ప్రభుత్వం అనుమతినివ్వగా, ఈ అనుమతిని 10 రోజులకు కుదిస్తూ హైకోర్టు ఉత్తర్వులిచ్చింది. సంక్రాంతికి కొత్త సినిమాలు సందడి చేయనున్నాయి. ముఖ్యంగా టాలీవుడ్ నుండి హీరో రామ్ చరణ్ నటించిన చిత్రం గేమ్ ఛేంజర్, నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్.. విక్టరీ వెంకటేశ్ నటించిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రాలు పండుగ బరిలో నిలిచాయి. ఇందులో గేమ్ ఛేంజర్ మూవీ ఈనెల 10వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఈనెల 12న డాకు మహారాజ్ విడుదల కానుంది. జనవరి 14న సంక్రాంతికి వస్తున్నాం రిలీజ్ కానుంది. ఈ సినిమాల విడుదల సందర్భంగా టికెట్ల ధరల పెంపునకు ఏపీ ప్రభుత్వం అనుమతులనిచ్చింది. అయితే ఈ సినిమాల టికెట్ల పెంపునకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు అయిన సంగతి విదితమే. టికెట్ల ధరలను పెంచడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఇందులో గేమ్ ఛేంజర్, డాకు మహారాజ్ సినిమాలకు సంబంధించిన మూవీ టీమ్లను ప్రతివాదులుగా చేర్చారు. నిబంధనలకు విరుద్ధంగా టికెట్ల పెంపు జరిగిందని ప్రభుత్వ ఉత్తర్వులు రద్దు చేయాలని పిల్లో కోరారు. ఈ పిటిషన్ పై బుధవారం విచారణ చేపట్టిన హైకోర్టు టికెట్ల రేట్లపై సంచలన తీర్పును వెల్లడించింది. ఈ రెండు సినిమాల టికెట్ రేట్లను 14 రోజులు పెంచుకోవడానికి ప్రభుత్వం అనుమతినివ్వగా, ఈ అనుమతిని 10 రోజులకు కుదించింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం విడుదలైన 10 రోజుల వరకు పెంచిన రేట్లు అందుబాటులో ఉంటాయి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com